
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 11 జనవరి 2023







18 నుంచి సీఐటీయూ అఖిలభారత మహాసభలు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. మహాసభలకు సంబంధించి మంగళవారం సిద్దిపేటలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో సీఐటీయూ 17వ అఖిలభారత మహాసభలు జరగనున్నాయని అన్నారు. దేశ సంపదను కాపాడడానికి సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్మిక వర్గం శ్రమతో కూడబెట్టిన సంపద తనకే చెందే విధంగా విధానాలు ఉండాలన్నారు. అందుకు ప్రత్యామ్నాయ విధానాలు అవసరమన్నారు. రాబోయే కాలంలో ప్రజల అవసరాలు తీర్చే ప్రత్యామ్నాయ విధానాల కోసం సీఐటీయూ సమర శంఖం పూరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, కమిటీ సభ్యులు మండల భాస్కర్ నాయకులు రవీందర్ రెడ్డి, అరవింద్, కనకరాజ్, సుదర్శన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత ముంగిట్లో ఉపాధి అవకాశాలు: మంత్రి



నవ తెలంగాణ-కొండపాక

జిల్లాలోని నిరుద్యోగ యువత ముంగిట్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు తొందరలోనే రాబోతునాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ప్రభుత్వ పరంగా నిర్మిస్తున్న ఐటీ టవర్ పనులను మంత్రి హరీశ్‌రావు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పనుల వేగవంతంగా చేపట్టాలని చెప్పారు. సిద్దిపేట ప్రాంత యువతకు గొప్ప వరం ఐటీటవర్ అని అన్నారు. మార్చి కల్లా పనులు పూర్తి కావాలని, ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

చలి పంజా

- ఈశాన్య గాలుల ప్రభావం • 11 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వనుకుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు • పిల్లలు, వృద్ధులు బయటికెళ్లొద్దని వైద్యుల సూచన
- తెల్లవారుజామునే పనుల్లోకెళ్లే వారికి తిప్పలు





నవతెలంగాణ-మెదక్ ప్రతినిధి

చలి పంజా విసురుతోంది. ఈశాన్య గాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతల క్షీణిస్తున్నాయి. మూడు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చలి వణుకు పుట్టిస్తోంది. తెల్లవారుజాము, సాయంత్రం, రాత్రి వేళల్లో జనం బయటికి రావాలంటే జంకుతున్నారు. అమ్మో ఇగం పొడైపోను ప్రాణం పోతుందంటూ అల్లాడుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 11, 12 డిగ్రీలకు పడిపోవడంతో తట్టుకోలేకపోతున్నారు. పిల్లలు, వృద్ధులు, అస్తమా, హృద్రోగులు చలిగాలుల తీవ్రతకు వణికిపోతున్నారు. తెల్లవారుజామున పనులు చేసేవారు చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, మంకీక్యాప్‌లు, తలరుమాళ్లు వంటివి వాడుతున్నారు. చలి ప్రభావంతో జలుబు, జ్వరం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో చలి ప్రభావం సహజంగా ఉంటుంది. ప్రస్తుతం వీస్తున్న ఈశాన్య గాలుల ప్రభావంతో చలి సాధారణ పరిస్థితికి మించి ఉండడంతో జనం తట్టుకోలేకపోతున్నారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో నెల క్రితం చలి ప్రభావం ఉన్నపట్టికీ ఆ తర్వాత పెద్దగా చలి లేదు. మూడు రోజులుగా ఈశాన్య గాలుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. మధ్యప్రదేశ్ విదర్భ నుంచి వీస్తున్న చలి గాలులతో ఇప్పటికే ఉత్తర తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం ఆరెంజ్ జోన్‌గా అలర్ట్ చేసింది. చలి ప్రభావం దక్షిణ తెలంగాణలోనూ తీవ్రంగా ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్షీణత కనిపించడంతో ప్రజలు సాయంత్రమైతే బయటికెళ్లట్లేదు. తెల్లవారుజామున కూడా చలికి వణికిపోవాల్సి వస్తుండడంతో తమ పనులకు వెళ్లలేకపోతున్నారు. వెళ్లాల్సి వస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇగంతో అల్లాడుతున్న జనం

గాలులు తీవ్రత ఉండడంతో ఇగం మస్త్ ఎక్కువైంది. ఊర్లల్లో యాసంగి వరి నాట్ల పనులు జోరుగా సాగుతున్నాయి. పొద్దున్నే పొలాలకు పనులకెళ్లే వ్యవసాయ కూలీలు, రైతులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. నీళ్లల్లో పని చేయాల్సి వస్తుండడంతో ఎండ ముదిరే వరకు చలితో వణికిపోతున్నారు. పొలం పనులు, పాలు, కూరగాయలు, ఇంటి పనులు చేసుకునే వాళ్లు తెల్లారి వీచే గాలి వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాల్లో సైతం పేపర్ బాయ్స్, కంపెనీలకెళ్లే కార్మికులు, పాల వ్యాపారులు, మున్సిపాలిటీ సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రు. స్కూల్ పిల్లలు పొద్దునే లేచి తయారు కావడానికి ఇబ్బంది పడుతున్నారు. పరీక్షల సీజన్ కావడంతో ఇంటర్, పదో తరగతి విద్యార్థులు సాయంత్రం పూట ట్యూషన్స్ వెళ్తున్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు భవనాల్లో కిటికీలకు త లుపుల్లేకపోవడం, సరిపడ దుప్పట్లు లేకపోవడంతో చలికి వ ణికిపోతున్నారు. మున్సిపాలిటీ కార్మికులు రాత్రి, తెల్లవారు జామున్నే రోడ్లు ఊడ్చడం, చెత్త సేకరణ పనులు చేస్తున్నా రు. వీరు చలి వల్ల అల్లాడిపోతున్నారు. స్వెటర్లు, మంకీక్యాపు లు, రగ్గుల కొనుగోలు కూడా రెండు మూడు రోజులుగా పెరిగింది. పట్టణాలు, ఊర్లల్లో చలి మంటలేసుకుంటూ చలినుంచి ఉపసమనం పొందుతున్నారు.

చలి ప్రభావం పడితే ప్రమాదం: వైద్యులు

ఈశాన్య గాలులు వీస్తుండడంతో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. చలిగాలులు వీస్తు న్నందున ప్రజలు తగిన జాగ్రతలు తీసుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలు, వృద్దులు, అస్తమా, హృద్రోగస్తులు చలిగాలులకు బయటికి వెళ్లకూడదని సూచిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పుల వల్ల చిన్న పిల్లల్లో జలుబు, దగ్గు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అస్తమా పేషెంట్లు చలి తీవ్రత వల్ల శ్వాస పీల్చుకోలేకపోతున్నారు. ఎనలైజర్స్ వాడాల్సి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. చలికి చర్మ వ్యాధులు వస్తున్నాయి. శరీరమంతా పగిలిపోయినట్లు అవుతున్నాయి. చలి గాలులకు బయట తిరకుండా ఉండడమే కాకుండా వేడి పదార్థాలను తీసుకోవాలని, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీం వంటి పదార్థాలు తీసుకోవద్దని డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు.

11 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఉమ్మడి మెదక్ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రతలు 28 డిగ్రీలు నమోదవుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రతలు 29 డిగ్రీలు, మంగళవారం కనిష్ఠం 13 డిగ్రీలు, గరిష్ఠం 28 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిద్దిపేట జిల్లాలో సోమవారం కనిష్ఠం 12 డిగ్రీలు, గరిష్ఠం 28 డిగ్రీలు, మంగళవారం కనిష్ఠం 11 డిగ్రీలు, గరిష్ఠం 28 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్ జిల్లాలో సోమవారం కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలు, గరిష్ఠం 26 డిగ్రీలు నమోదు కాగా మంగళవారం కూడా కనిష్ఠం 11 డిగ్రీలు, గరిష్ఠం 28 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో మూడు నాలుగు రోజుల పాటు ఈసాన్య గాలుల ప్రభావం ఉండే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. సంక్రాంతి పండుగకు మస్త్ చలే చలి అన్నట్లు ఉండనుంది. పండగ ప్రయాణాలకు ఇబ్బంది కల్గనుంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

నూతల క్యాలెండర్ ఆవిష్కరించిన నేతలు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

నిజాలను నిర్భయంగా, వాస్తవాలను వార్తలుగా అందించడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని, అనుదినం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ న్యాయం వైపు పోరాటం చేస్తోందని జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, సర్పంచ్ ముత్యంగారి యాదగిరి, వార్డు సభ్యులు మాశెట్టి నరేష్ గుప్తా, జీర్కపల్లి కుమ్మరి పవన్ కళ్యాణ్, తుమ్మల రాజేశ్వరి గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లులు పబ్బ అశోక్ గుప్తా, కెంసారం నాగరాజు, రెడ్డి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కారోబార్ ముఖ్యర మహేష్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు బ్యాగరి శంభు లింగం ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందేందుకు ఇలాంటి దినపత్రికలు ముందుకు రావాలన్నారు. నిరంతరం సమస్యలను వెలికి తీయడమే కాకుండా ప్రజల పక్షాన నిలబడి పరిష్కారమయ్యే వరకు నవ తెలంగాణ కృషి చేస్తోందన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.1.2 కోట్లు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి హుండీ ద్వారా రూ 1,02,93,399 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలజీ తెలిపారు. మంగళవారం ఆలయ ముఖ మండపంలో హుండీలనూ సిద్దిపేట డివిజన్ ఇన్స్పెక్టర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివరాకృష్ణ సేవాసమితి సభ్యులు లెక్కించారు. నగదు రూ1,02,93,399, విదేశీ కరెన్సీ నోట్లు 35, మిశ్రమ బంగారం 195 గ్రాములు, మిశ్రమ వెండి 10కిలోల 300 గ్రాములు, పసుపు బియ్యం 18 క్వింటాళ్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గీస భిక్షపతి, ఆలయ ధర్మకర్తలు, రఘువీరరెడ్డి, సౌజన్య ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, పోలీస్ సిబ్బంది ,ఆలయ సిబ్బంది, శివరామకష్ణ సేవ సమితిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్ర

- ఆలిండియా రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

'దేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నుదన్నుగా నిలుస్తున్న రవాణా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్ర చేస్తున్నారు' అని ఆలిండియా రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర మంగళవారం సిద్దిపేటకు చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణారంగ సవరణ చట్టం 2019 ప్రకారం మొత్తం రవాణా రంగాన్ని మోడీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నారని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే వ్యక్తిగత వాహనాలు నడుపుతూ ఉపాధి పొందుతున్న వారు సైతం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ శక్తులను ఎదిరించి రవాణా రంగ వ్యవస్థను కాపాడుకునే విధంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీలో అమలు చేస్తున్న కార్మిక హక్కులను హరించే ధోరణిని మానుకోవాలన్నారు. కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీపు జాత సిద్దిపేటకు చేరుకున్న సందర్భంగా రవాణా రంగ కార్మికులు ఘన స్వాగతం పలికారు. రోడ్డు ట్రాన్స్పో ర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రవికుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, బేకాస జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్. నాయకులు చంద్రం, మహేష్, సుదర్శన్, నర్సింలు, కనకయ్య, శిరీష, సంజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, ప్రతి మండల, జిల్లా కేంద్రంలో అడ్డా స్థలం కేటాయించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంఘర్ష యాత్ర మెదక్ జిల్లాకు మంగళవారం చేరుకుంది. మెదక్ బస్ డిపో వద్ద నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ ఉన్నత చదువుకొని ఉద్యోగాలు దొరక్క రవాణా రంగంలో స్వయం ఉపాధి పొందుతున్నారని అన్నారు. నిత్యం ప్రమాదాలకు గురౌతున్నారని, కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని తెలిపారు. కార్మికులను ఆదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని 2007లోనే వీవీగిరి నేషనల్ ఇన్స్టిట్యూట్ సంస్థ ప్రభుత్వానికి నివేదించిందన్నారు. దేశవ్యాప్త సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఒక కార్మికుడు పని చేస్తున్న చోట ఆ సంక్షేమ బోర్డును పథకాల అమలు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. 15 సంవత్సరాలు గడిచినా నేటికి ఆ నివేదిక అమలుకు నోచుకోలేదని వాపోయారు. కేరళలో ఏర్పడ్డ వామపక్ష ప్రభుత్వం ఆ రాష్ట్రంలో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోటార్ వాహన చట్టం 2019 రవాణా రంగాన్ని సరళీకరణ చేయడం ద్వారా ప్రమాదాల రేటు తగ్గకపోగా పెరుగుతున్నదన్నారు. కాలుష్యం, ట్రాఫిక్ జామ్ మరింత పెరిగాయన్నారు. ఫెనాల్టీలను పనిష్మెంట్లను విపరీతంగా పెంచడం ద్వారా ప్రమాదాలను తగ్గిస్తామని చెప్పడం మరో భూటకమన్నారు. నిజానికి ఈ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తి తన తప్పును తెలుసుకొని సరిచేసుకునే విధంగా పనిష్మెంట్లు ఉండాన్నారు. వాహనాల రద్దీకనుగుణంగా రోడ్డు రవాణా రంగంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజల్లో అవేర్నెస్ పెంచి ప్రజా రవాణాను మెరుగుపరచాలన్నారు. ఆక్సిడెంట్ కేసుల్లో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు మేరకు ఇన్సూరెన్స్ డబ్బులు బాధితులకి చెల్లించేవారని, ఇప్పుడు దీనిపై సీలింగ్ విధించి ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలు వచ్చేలా చేరుస్తున్నారని అన్నారు. కార్మికులకు, ప్రజలకు నష్టం కలిగించే అనేక అంశాలు సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనుభవంలో ఓలా, ఉబర్ సంస్థలు 35 శాతం కమిషన్ తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, బసవరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, కడారి నాగరాజు, కోశాధికారి నర్సమ్మ, నాయకులు ఆసీఫ్, రమేష్, మహేష్, చంద్రయ్య, యేసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.250 కోట్లతో రాష్ట్రంలో రెండో విడత కంటి వెలుగు

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు





నవ తెలంగాణ-కొండపాక

రాష్ట్రంలో ఎవరూ దృష్టి లోపంతో బాధపడకూడదనే ఉద్దేశంతో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రూ.250 కోట్లతో చేపట్టామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,500 బృందాలు 100 రోజుల పాటు పనిచేస్తాయన్నారు. ప్రతి క్యాంపులో మెడికల్ ఆఫీసర్, అప్తామాలజిస్టు, ఇద్దరు ఏఎన్ఎంలు, ముగ్గురు ఆశా వర్కర్లు, డాటాఎంట్రీ ఆపరేటర్ ఉంటారన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ స్క్రీనింగ్, కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సతీశ్‌కుమార్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. ఎమ్మెల్సీలు పారూక్ హుస్సేన్, యాదవ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్యే ఒడితెల సతీష్, ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డి ఎం హెచ్ ఓ కాశీనాథ్, అధికారులు పాల్గొన్నారు.

పదిలో మనమే ఫస్ట్ రావాలి

పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం మొదట స్థానంలో నిలిచేలా కృషి చేసిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక తరగతుల నేపథ్యంలో విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. ఈసారి పదిలో పక్కా ప్రణాళికతో ముందుకు పోదామన్నారు. ప్రజాప్రతినిధులు కూడా 10 విద్యార్థుల చొప్పున దత్తత తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 10వేల మంది విద్యార్థులకు కేసీఆర్ డిజిటల్ కంటెంట్ అనే కాన్సెప్ట్‌తో బుక్స్ పంపిణీ చేయబోతున్నామన్నారు. కరోనా కంటే ముందు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలకు రూ.25 వేలు ఇచ్చామన్నారు. పది జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు బహుమతి ఇస్తాన్నారు.

కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని, సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సంగారెడ్డికి వైద్య కళాశాల వచ్చిందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కొండాపూర్ మండలం తొగర్‌పల్లి గ్రామ కాంగ్రెస్ ఎంపీటీసీ గౌరీరెడ్డి సంతోష సంతోష్‌రెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి మాధవ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మాణిక్యం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్‌తో పాటు దాదాపు 100 మంది కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల రావడం సీఎం కేసీఆర్ ఘనత అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంగారెడ్డి అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలు సంగారెడ్డికి తెచ్చుకున్నామని చెప్పారు. సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన నడుస్తున్నాయని, తొందర లోనే సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలం, సంగారెడ్డి లకు గోదావరి జలాలు రానున్నాయని అన్నారు. నియోజకవర్గం లో అభివృద్ధి పనుల గురించి చింత ప్రభాకర్ సీఎం కేసీఆర్ , మున్సిపల్ మంత్రి కేటీఆర్ , నా వెంబడి పడి పనులు చెపిస్తున్నారన్నారు. గెలిచిన ఎమ్మెల్యే హైదరాబాద్ లో ఉంటాడు.. గెలిచిన ఓడిన సంగారెడ్డి ప్రజల మధ్య ఉండే నాయకుడు .. ప్రజా సేవకుడు చింతా ప్రభాకర్ అని మంత్రి అన్నారు. సంగారెడ్డి , సదాశివ పెట్ మున్సిపాలిటి లకు నీళ్ల , గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, గ్రామ పంచాయితీ నిధుల విషయం లో మమ్మల్ని అడుగుతూ పనులు చెపిస్తున్న నేత చింతా ప్రభాకర్ అని, ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 మంది ఎమ్మెల్యే లకు ఒక్క ఎమ్మెల్యే నే కాంగ్రెస్ పార్టీ ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ మునిగి పోయే నావ అని , కాంగ్రెస్ పార్టీ లో ఉన్న నలుగురు నాలుగు దిక్కులు అని, వాళ్ళకి వాళ్ళకే సఖ్యత లేదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వచ్చే ఎన్నికల్లో 10 కి 10 గెలిచేది గులాబీ జెండా, బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. సంగారెడ్డి పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని, ప్రజాప్రతినిధులు , నాయకులు ఐక్యంగా ఉండండి మీకు అన్ని విధాలా నేను అండగా ఉంటానన్నారు. సంగారెడ్డిలో గెలిచేసి బి ఆర్ ఎస్ పార్టీ నే.. ఎగిరేది గులాబీ జెండా అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల కోరకు నియోజకవర్గ అభివద్ధి కొరకు పరితపించే నాయకుడు చింతా ప్రభాకర్ అని అందరం కలిసి కట్టుగా పార్టీ అభివద్ధి కి, నియోజకవర్గ అభివద్ధికి కషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఎంపీటీసీ తో పాటు సురారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గొల్ల నర్సింహులు, రోజా శ్రీనివాస్ , ఇస్మాయిల్ , ఏర్పుల బందయ్య , నిజాంపూర్ గ్రామానికి చెందిన గూడల సత్యనారాయణ, కుమ్మరి నర్సింలు , బేగం రమేష్, రాజశేఖర్ రెడ్డి , కౌసర్, దాదాపు 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి , ఎంపీపీ మనోజ్ రెడ్డి , జడ్పిటిసి పద్మావతి పాండురంగం, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకం విఠల్ , లక్ష్మీ చంద్రయ్య , శ్రీకాంత్ రెడ్డి , మల్లా గౌడ్, మాదవ రెడ్డి , విఠల్ రెడ్డి , కరుణాకర్ సత్యనారాయణ, రమేష్, సలావుద్దీన్ , మన్నే అశోక్ , నజీర్ పటేల్, బంటు అంతయ్య, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సెలవులకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

- సంగారెడ్డి రూరల్ సీఐ శివలింగం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి పండుగ సెలవులున్నందున ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని సంగారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.శివలింగం తెలిపారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పండుగ కోసం తమ సొంతూర్లకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం పూట రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, హౌరేక్‌మాల్ వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని కోరారు. రాత్రివేళ కూడా అనుమానంగా సంచరించే వ్యక్తుల్ని పలకరించాలన్నారు. శివారు ప్రాంత కాలనీల్లో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం పూట వెతకడం, రాత్రి చోరీలకు పాల్పడడం జరుగుతుందన్నారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి వెళ్లకూడదన్నారు. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పాలన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పక్కింటి వారి ద్వారా ఇంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న వృద్ధులు, మహిళలు ఎవరైనా అపరిచితులు సమాచారం పేరుతో వస్తే నమ్మవద్దని సూచించారు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులను ఉంచకపోవడం మంచిదన్నారు. బ్యాంకు లాకర్లో పెట్టుకుంటే ఇంకా మంచిదన్నారు. కాలనీల వారిగా గస్తీ దళాలను, ఇంటి ముందు ఒక లైట్ బల్బు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటికి తాళం కనిపించకుండా ఇంటి ముందు ఒక పర్దలాంటిది కట్టుకుంటే మంచిదన్నారు. సీసీ కెమెరా కూడా ఉపయోగించుకోవడం మంచిదన్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. అనుమానిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేసి దొంగతనాల్ని నివారించేందుకు దోహదపడాలని కోరారు. ఏదైన సమాచారం ఇవ్వదలిస్తే 100కు డయల్ చేయాలన్నారు. సంగారెడ్డి సీఐ శ్రీధర్‌రెడ్డి సెల్ నెంబర్ 8712656718, సంగారెడ్డి రూరల్ సీఐ సెల్ నెంబర్ 8712656719లకు సమాచారం ఇవ్వొచ్చని తెలిపారు.

మూగ యువతపై లైంగికదాడి చేసిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన మూగ యువతిని గత నెల 26న కిడ్నాప్ చేసి ఆమెపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన మూగ యువతని చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన బోయిని కనకస్వామి కిడ్నాప్ చేసి ఆమెపై లైంగిక దాడి చేశాడు. మూగ యువతి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సమష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి: ఎంపీ



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రజాప్రతినిధులంతా సమష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాలరాజు తెలిపారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. సోమవారం ప్రజా ప్రతినిధులు సహాయ నిరాకరణకు దిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి మండల ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు కేటాయించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచులు, ఎంపీటీసీలు సహాయ నిరాకరణ ఉపసంహరించుకొని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వెలికట్టలోవాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-కొండపాక


కొండపాక మండలం వెలికట్ట గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన గూడ మల్లారెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమ్ముల రమేష్, మల్లారెడ్డి కుటుంబ సభ్యులు గూడ మహేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొండపాక మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు 25 టీంలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు.

కార్మిక చట్టాల అమలులో కేంద్రం విఫలం



నవతెలంగాణ-చేర్యాల

కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. బెంగుళూరులో జరిగే సీఐటీయూ జాతీయ మహాసభల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను సీఐటీయూ మండల కన్వీనర్ రాళ్లబండి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికులకు ద్రోహం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలోజు శ్రీహరి, బండకింది అరుణ్ కుమార్, ఇప్ప కాయల శోభ ,రేపాక కుమార్,మేర్గోజు రామచంద్రం, బి.రమ, తేలు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



సత్వార్ పంచాయతీని తనిఖీ చేసిన జెడ్పీసీఈఓ



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని సత్వార్ గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను జడ్పీ సీఈఓ ఎల్లయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో సుమతి, ఎంపీఓ మహేష్ కుమార్‌లతో కలసి గ్రామపంచాయతీకి వెళ్లి రికార్డులు పరిశీలించారు. గ్రామంలో ఉన్న నర్సరీ, స్మశానవాటిక రోడ్డు నిర్మాణ పనులు, డ్రయినేజీ పనులను పరిశీలించి.. వాటిలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద పెంచుతున్న నర్సరీలో కొన్ని చెట్లు ఎండిపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల నిర్వహణలో గ్రామ సెక్రెటరీ మారుతి చేస్తున్న కార్యక్రమాలను చూసి అభినందించారు. గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలను సీఈఓ దృష్టికి సర్పంచ్ మాణిక్ రెడ్డి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణంతో పాటు తమ గ్రామంలో పీహెచ్సీ ని ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ మాణిక్య రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నిజాంపూర్, సూరారం గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిజాంపూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్, రమేష్‌లతోపాటు ముగ్గురు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేఆరు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత మొదటిసారిగా పార్టీలో చేరిన వారీగా నిజాం పూర్ గ్రామస్తులకు స్థానం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ, కిష్టయ్య, రైతుబంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల అంజనేయులు, ఎంపీటీసీలు సునీతా సుధాకర్, మాధవరెడ్డి, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మునిగే నవీన్, లక్ష్మారెడ్డి, శేఖర్, దాసు, సలావొద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.



నిధులు మంజూరీ చేసినందుకు ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని ర్యాకల్ గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.37.00 లక్షలు, ప్రైమరీ పాఠశాలకు రూ.25.00 లక్షలు, నూతన సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10.00 లక్షలు, ర్యాకల్ నుంచి పోతన్‌పల్లి మీదుగా పల్లు తండా వరకు డాంబర్ రోడ్డు పునరుద్దరణకు రూ.1.54 కోటి మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధుల ఆయా గ్రామాల తరఫున ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పరమేష్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు సాయ గౌడ్, జెడ్పీహెచ్ఎస్ విద్య కమిటీ చైర్మెన్ జ్ఞానేశ్వర్, ప్రైమరీ స్కూల్ విద్య కమిటీ చైర్మెన్ పండరి, మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులు ఉన్నారు.



యువతకు క్రికెట్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే..

మండలంలోని చల్లగిద్ద గ్రామపంచాయతీకి చెందిన యువతకు నూతన క్రికెట్ కిట్లను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర చారి,మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పార్టీ మండల మాజీ అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, ఎంపీటీసీ విఠ్ఠల్, సర్పంచ్‌లు రాజు, గంగారాం, రాములు, రాజు తదితరులు ఉన్నారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చీకుర్తి, రత్నాపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో మృతిచెందిన పలువురి కుటుంబాలను జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు మంగళవారం పరామర్శించారు. రత్నాపూర్ మాజీ సర్పంచ్ ధనరాజ్ తల్లి చంద్రమ్మ ఇటీవలే మృతి చెందింది. అలాగే చీకుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పండరి మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. పండరి చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, రత్నాపూర్ సర్పంచ్ రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు చీకుర్తి జనార్ధన్‌రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులున్నారు.



సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీఐటీయూ అఖిలభారత మహాసభలు ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరుగుతున్నాయని.. ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వివిధ పరిశ్రమల ఎదుట జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోని కార్మిక వర్గం ఎదురుకుంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తారన్నారు. లేబర్ కోడలు, మతో న్మాదం, ప్రైవేటీక రణ, నిరుద్యోగము, ధరలు పెరగడం, రైతాంగ సమస్యలు, ప్రజా సమస్యలు అన్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిచడం జరుగు తుందన్నారు. న్యూ ల్యాండ్ నాయకులు శ్రీధర్ రావు, వెంకటేష్, పిఎల్ గౌడ్, టీఐ డీసీ నాయకులు భాస్కర్‌రెడ్డి, వేణు, శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నీరాకు వేదామృతం పేరు పెడితే తప్పేంటి?

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం పేరు పెడితే వేదాలను కించపరిచినట్టు ఎలా అవుతుందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్ ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ అధ్యక్షతన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరా కేఫ్ త్వరలో ప్రారంభం కానున్న దన్నారు. ప్రకృతి సిద్ధంగా తాట, ఈత చెట్లనుంచి సూర్యరశ్మి రాకముందే తీసే స్వచ్ఛమైన పానీయం నీరా అని అన్నారు. దీనిని బాటిల్స్‌లో, ప్యాకెట్లలో నింపి వినియోగదారులకు అందజేస్తారన్నారు. ఈ నీరాకు ప్రభుత్వం వేదామృతం అనే పేరు పెడితే.. దాన్ని తొలగిం చాలని బ్రాహ్మణ సంఘాలు అనడం సరికాదన్నారు. దీనివలన వారికి వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. దేవుళ్ళ పేరుతో లిక్కర్ షాపులు ఉన్నాయని.. మరి వాటిపై ఎందుకు అభ్యంతరాలు చెప్పడం లేదన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి సమిష్టి కృషితో విజయవ ంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో కోరారు.కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలో 17,11,685 మందికి స్క్రీనింగ్ చేయడానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 647 గ్రామపంచాయతీలు, 8 మున్సిపాలిటీలలోని 199 వార్డులు, జీహెచ్ఎంసి పరిధిలోని మూడు వార్డులలో మొత్తం 854 క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కంటి వెలుగు క్యాంపులు ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఆర్పీలు, మున్సిపల్ కమిషనర్లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.కంటి వెలుగు పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో కంటి వెలుగు ప్రోగ్రాం షెడ్యూల్ మేరకు ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నియోజక, మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సి పల్ కమిషనర్లు కంటి వెలుగు క్యాంపుల విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామపం చాయతీలు, మున్సిపాల్టీలో కంటి వెలుగు క్యాంపు లొకేషన్స్, తేదీ, సమ యం గురించిన వివరాలను ముందస్తు ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలను ప్రదర్శించాలని, టామ్ టామ్/మైక్ అనౌన్స్ మెంట్ ద్వారా తెలియజేయాలని సూచించారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు క్యాంపులను వినియోగించుకునేలా చూడాలని కోరారు. జిల్లాలో క్యాంపుల నిర్వహణకు సంబంధించి గ్రామ, మం డల, డివిజన్, మున్సిపల్ స్థాయి సూక్ష్మ ప్రణాళికను ఆయా అధికారులు,ప్రజా ప్రతినిధులకు అందజేయడం జరిగిందని, ఆయా తేదీలలో ఆయా వార్డులలో, గ్రామాలలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి వెలుగు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కోహీర్

మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్ మౌలానా మోహీయోద్దీన్ దర్గా వద్ద జరుగుతున్న 764వ ఉర్సే షరీఫ్ ఉర్సు ఉత్సవాల్లో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యేకు ఉర్సు కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. దర్గాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద్భంగా ఉర్సు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాపూలమాలలతో సన్మానించారు. అనంతరం ఖవాలి కార్యక్రమం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మౌలానా మోహీయోద్దీన్ దర్గా వద్ద కమిటీ సభ్యులు, కోహీర్ ప్రజల కోరిక మేరకు రూ.20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపడతామన్నారు. మౌలానా మోహీయోద్దీన్ దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దర్గాలో ప్రార్థనలు చేసినట్టు తెలిపారు. ఉర్సు ఉత్సవ కమిటీ సదర్ షౌకత్ అలీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కె.నర్సిములు, జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు మోహియోద్దీన్, సర్పంచ్ ఎస్‌కె జావిద్, మాజీ సర్పంచ్ మొహమ్మద్ కలిమ్, వైస్ ఎంపీపీ షాకిర్ అలీ, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, ముర్తుజ, సందీప్, రైయిస్, ఫిర్దోస్, యూసుఫ్ పటేల్, జలీల్, సాజిద్ తదితరులు ఉన్నారు.

నేటి బహిరంగ సభకు భారీగా తరలిరావాలి





నవతెలంగాణ-జహీరాబాద్, కొండాపూర్, పటాన్‌చెరు

రవాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సంఘర్ష్ యాత్రను జయప్రదం చేయాలని.. నేడు (బుధవారం) సంగారెడ్డిలో చేపట్టనున్న భారీ ర్యాలీని, సభను జయప్రదం చేయాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. సంఘర్ష్ యాత్ర జయప్రదం చేయడం కోసం సోమవారం సంగారెడ్డిలో ప్రారంభించిన జీపుజాత రెండోరోజున జహీరాబాద్, కొండాపూర్ మీదుగా పటాన్‌చెరుకు చేరింది. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందికి పైగా రవాణా రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నా.. ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో ఈ రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, పెంచిన ఫైన్‌లను తగ్గించాలని, అనువైన స్థలాల్లో అడ్డాలను ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కారం చేయాలంటూ సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. కాగా నేడు సంగారెడ్డి జిల్లాలో రవాణా రంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భారీ ర్యాలీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని.. ఈ సభలో కొండాపూర్ మండలంలోని రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, నాయకులు ఎల్లప్ప, తబరేజ్, అశోక్, నాగిరెడ్డి, కొండాపూర్‌లో రవాణా రంగ కార్మికుల యూనియన్ నాయకులు వెంకన్న, రాములు, సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు, నాయకులు అర్జున్, వెంకటేశం, మల్లేశం, రఘు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్‌ను వెంటనే నియమించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు వెంటనే చైర్మెన్‌ను నియ మించాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులపై మతో న్మాదుల కుట్రలను తిప్పికొట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు అతిమేల మానిక్ అన్నారు. కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సంఘం జిల్లా కార్యాలయంలో మంగ ళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ కమిషన్లకు చైర్మెన్‌లను నియ మించినప్పటికీ.. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్‌ను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో దళి తుల పైన బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. దళితుల మీద జరిగిన ఘట నలపై ప్రభుత్వం సరిగా స్పందించట్లేదని ఆరోపించారు. నిజామా బాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో దళిత టీచర్ పై ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు దాడి చేస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణ మన్నారు. నింది తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాం డ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ, ఎస్టీ కమిష న్‌కు చైర్మెన్ సభ్యులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, నాయకులు మల్లేశం, దత్తు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాజీవ్ గృహకల్ప లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని.. వారికి వెంటనే ఇండ్లు అందజేయాలని సీపీఐ (ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. 2009లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. నాడు అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి మరీ రూ.49,000 రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించారన్నారు. అయితే ఏండ్లు గడుస్తున్నా లబ్దిదారులకు మాత్రం ఇండ్లను మంజూరు చేయలేదన్నారు. దీంతో అద్దె ఇండ్లల్లో ఉన్నవారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సొంతింటి స్థలం కోసం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి.. స్వరాష్ట్రంలో గూడు లేక అద్దె ఇండ్లల్లో ఉంటున్నామని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాజీవ్ గృహకల్ప లబ్దిదారులకు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు షబ్బీర్, బాలరాజు, మల్లేశం, రాము, పంతులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



కోహిర్ ఎంపీటీసీకి మాతృవియోగం

నవతెలంగాణ-కోహిర్

కోహిర్ ఎంపీటీసీ హన్నాన్ జావిద్ మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ తన్విర్ ఆసుపత్రికి వెళ్లి హన్నాన్ జావిద్‌ను పరామర్శించారు.



సిద్దివినాయక ఆలయానికి సందర్శకుల తాకిడి

- అంగారక చతుర్థి కావడంతో వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరొందిన రేజింతల్ సిద్దివినాయక ఆలయానికి అంగారక చతుర్థిని పురస్కరించుకుని మంగళవారం వేలాదిగా భక్తులు తరలివచ్చారు. సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్, నారాయణఖేడ్‌తో పాటు వివిధ పట్టణాల నుంచి తెల్లవారుజాము నుంచే సందర్శకుల తాకిడి మొదలైంది. సంవత్సరంలో ఒకేరోజు అంగారక చతుర్థి రావడం.. అదికూడా మంగళవారమైన ప్రత్యేక రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. కాగా జహీరాబాద్ పట్టణానికి చెందిన భక్తుడు బలవంత్ రెడ్డి ప్రతీయేడు చతుర్థికి దాతగా పూలతో వైభవంగా ఆలయాన్ని అలంకరిస్తూ వస్తున్నాడు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ట్రస్ట్ రేజింతల్ అశోక్, నీలా రాజేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. మరొపక్క భక్తులకు ఇబ్బంది కలగకుండా జహీరాబాద్ డీఎస్పీ రఘు, రూరల్ సీఐ సోముల వెంకటేష్, వివిధ స్టేషన్ ఎస్సైలు వినయ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, కాశీనాథ్, ఏఎస్ఐ వెంకటేష్ యాదవ్‌లు సిబ్బందితో కలిసి భద్రతా చర్యలు చేపట్టారు.

ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే..

అంగారక చతుర్థి సందర్భంగా రేజింతల్ ఆలయాన్ని కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్‌రావు వేర్వేరుగా సందర్శించారు. దీంతో ఆలయ ట్రస్ట్ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ట్రస్టు ఆధ ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, డీసీఎంఎస్ శివకుమార్‌ను శాలువాతో సన్మానించారు. హద్నూర్ సర్పంచ్ వీరమని, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మఠంశెట్టి రాజ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు అశోక్ రేజింతల్, నీలా రాజేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.





261 సర్వేనెంబర్‌లోని అర్హులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- క్రీడా ప్రాంగణాలకు, స్మశానవాటికలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి
- సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ, సర్పంచుల డిమాండ్



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం పంచాయతీ పరిధిలోని 261 సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు సురభి నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. అన్నారంలోని 261 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గల అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలన్నారు. క్రీడా ప్రాంగణాల్లో, స్మశాన వాటికల్లో నీటి, విద్యుత్ సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గొల్ల కురుమలకు మేకలు, గొర్రెలు పంపిణీ చేస్తున్నప్పటికీ.. అటవీ అధికారులు అడవులకు కంచె వేస్తుండడంతో మేతకు తీవ్ర ఇబ్బంది వస్తున్నదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి.. గొర్ర, మేకలను మేతకోసం అడవిలోకి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వెద జల్లే పద్దతిన మండలంలో మొట్టమొదటిగా నల్లవల్లి గ్రామంలో వరి పంట సాగు చేశారన్నారు. దీంతో ఆ రైతుల కు చాలా తక్కువ మొత్తంలో ఖర్చు అయిందన్నారు. ఈ సీజన్లో అన్నారం పంచాయతీలో వరిపంట వెదజల్లే కార్యక్రమాన్ని చేపట్టా మని సూచించారు. ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. పీసీబీ అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు, కుంటలు మొత్తం కలుషితమవుతున్నాయని ఆరోపించారు. ఎంపీపీ ఉపాధ్యక్షులు మంజుల వెంకటేష్‌గౌడ్, స్పెషల్ ఆఫీసర్ రామేశ్వర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ దయాకర్ రావు, ఆరోగ్య కేంద్రం గుమ్మడిదల డాక్టర్ మధుకర్, నూత నంగా విచ్చేసిన కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్ట ర్ ప్రత్యూష, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు, పీసీబీ అధికారి అజయ్, అటవీ శాఖ అధికారి శ్రీశైలం, పంచాయతీరాజ్ ఏఈ మల్లేశం, ఆర్అండ్‌బి ఏఈ చంద్రశేఖర్, ఎంఈఓ రాంబాబు, అంగన్వాడి సీడీపీఓ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు

- ఏప్రిల్ 6న ఛలో ఢిల్లీ : ప్రజా సంఘాల నాయకులు



నవతెలంగాణ-కొండాపూర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 6న ఛలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా తిరుగుబాటు చేస్తామని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు రాజయ్య, బాబురావు, నరసింహులు మాట్లాడుతూ.. ఎనిమిదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, కూలీల సమస్యలను విస్మరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదోన్ని కొట్టి.. ఉన్నోనికి వెట్టి చాకిరి చేస్తున్నదని ఆరోపించారు. పెట్రోలు, గ్యాస్, డీజిల్ రోజురోజుకు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఏప్రిల్ 6న సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. జెండాలకు, పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు అమృతమ్మ, అర్జున్, సురేష్, ఆసిఫ్ అలీ, వెంకన్న తదితరులు ఉన్నారు.

మామిడిలో సాగు విధానంపై అవగాహన

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రస్తుతం మామిడి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రంజోల్‌లో ఏరువాక శాస్త్రవేత్త సరిత ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం మామిడి తోటల్లో పూత బాగా వచ్చిందని.. ఈ సమయంలో పీడలు నష్టపరిచే ఆస్కారం ఉంటుందన్నారు. కాబట్టి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మామిడి పూత దశలో ఉన్నందున ఈ వాతవరణ స్థితిలో బూడిద తెగులు సోకుతుందన్నారు. దీని నివారణకు హెక్సా కొనోజోల్2-3 గ్రాములు లేదా గంధకం 3 గ్రాములు లీటంఎకు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మామిడి తెనేమంచు పురుగు కోసం తయమితాక్షన్ 0.3 గ్రాములు 1 లీటరుకు కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. తామర పురుగుల కోసం ఫిప్రొనిల్ 2 మి లీ ఒక లీటరుకు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పిందలు గోధుమ గింజ సైజులో ఉన్నపుడు 13:0:45 10 గ్రాములు మరియు మైక్రో న్యుట్రెంట్ 5 గ్రాములు లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. పూత రాణి చెట్లకు 13:0:45 గ్రాముఎలు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. పండు ఈగ కోసం లోగకర్షన బట్టలు పెట్టుకోవాలన్నారు. పైన పిచికారిలో కేవలం ఆకులు తడిచేటట్టు కాకుండా కొమ్మలు అన్ని భాగాలు బాగా తడిచేల పిచికారి చేసుకోవాలన్నారు. దీని వల్ల మంచి దిగుబడి సాధించే ఆస్కారం ఉన్నదన్నారు. అనంతరం ఆలు గడ్డ, బొప్పాయి, పుచ్చకాయ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అధికారి అనూషరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, నర్సరి నిర్వాహకులు సతీష్ రైతులు సం గారెడ్డి, హసన్ మియ దేవరాజ్, వెంకట్ రెడ్డి, క్రుపరావు, బస్వరాజ్, మానయ్య, సలీమ్, ఫిరోజ్, డైమండ్ గుడ్డు సుందర్, ప్రభాకర్‌రెడ్డి, తారక్‌నాథ్, రాజు తదితరులు పాల్గొనారు.




బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-కొండాపూర్

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ కొండాపూర్ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న సిఆర్పి ఏ ఆనందం మంగళవారం గంగారం గ్రామంలో 'బడి బయట విద్యార్థుల'పై సర్వే చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. 6 నుంచి 14 ఏండ్ల వయసు గల బడీడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. బడీడు పిల్లలతో పనులు చేయిస్తే చట్టపరంగా వారి పైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని బడేటి పిల్లలందరినీ కూడా బడిలో చేర్పించి అక్షర జ్ఞానం అందించాలని కోరారు. దీన్ని గ్రామంలోని పెద్దలు యువకులు అందరూ బాధ్యతగా తీసుకొని బడిలో చేర్పించాలన్నారు.





జాతీయ లీడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలైన సెయింట్ ఆంథోనీస్ విద్యార్థులు



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాదులో జరిగిన జాతీయ లీడ్ ఛాంపియన్ షిప్ 2022-23 పోటీల్లో సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. సీనియర్ కోడింగ్ ఛాంపియన్ విభాగంలో సంగారెడ్డిలోని విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఎం.హ్యారీ, జి గౌతమ్‌లు లెర్న్ సోషల్ అండ్ లీవ్ సోషల్ అనే పేరుతో యాప్ డెవలప్‌మెంట్‌లో ద్వితీయ బహుమతిని గెలుపొందారు. ఈ సందర్భంగా సెంట్ ఆంథోనీస్ పాఠశాల చైర్మన్ ఆంథోనీరెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయడంలో అన్ని పాఠశాలల కంటే ముందంజలో ఉందన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో పోటీ చేయడం అంత తేలికైన విషయం కాదన్నారు. అయినప్పటికీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.115
రిటైల్	- రూ. 137
విత్‌స్కిన్	- రూ. 199
స్కిన్‌లెస్	- రూ. 226

అంకితభావంతో పనిచేయాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

బ్యాంకు లింకేజీలో మండలాలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అధిగమించుటలో సహాయ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్‌లు అంకితభావంతో పనిచేయాలని డీఆర్‌డీఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా సమాఖ్య భవన్‌లో బ్యాంకు లింకేజీపై మండలాల వారీగా సమీక్షిస్తూ చిలిపిచెడ్, కొల్చారం, టేక్మాల్, వెల్దుర్తి మండలాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. వారం రోజుల్లోగా తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్‌డీఓ భీమయ్య, డీపీఎం జాన్ కెనెడీ, డీపీఎం బ్యాంక్ లింకేజి ఇంచార్జ్ అధికారి పాల్గొన్నారు.

చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌కు స్థల పరిశీలన

2 ఎకరాల స్థలంలో పోలీస్ స్టేషన్
ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల పోలీస్ స్టేషన్‌కు మంగళవారం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని స్థల పరిశీలన చేశారు. సర్వేయర్ రవి ప్రసాద్‌తో 2 ఎకరాల స్థలం సరిపోతుందని తెలిపారు. శీలంపల్లి గేటు వద్ద సర్వే నెంబర్ 384, 385, 381లో పరిశీలించారు. చండూర్ సర్వే నెంబర్ 2లో పరిశీలించారు. అనంతరం చిలిపిచేడ్ గ్రామానికి చెందిన కొలను కిష్టారెడ్డి సర్వే నెంబర్ 172లో ఒక ఎకరం భూమిని మండలానికి ఇస్తానని మాట ఇవ్వడంతో ఆ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్, సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-పాపన్నపేట

పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు మొదటి రోజైన మంగళవారం అత్యంత వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మొత్తం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 22 టీములు హాజరయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు జరిగిన క్రీడోత్సవాలు నువ్వా నేనా అన్న రీతిలో పోటా పోటీగా కొనసాగాయి. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల లేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాపన్నపేట ఎస్సై విజయ్ కుమార్, ఏఎస్ఐ సంఘన్న,హెడ్ కానిస్టేబుల్ వీరప్ప, పాపన్నపేట ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం, మండల నోడల్ అధికారి అంజాగౌడ్, స్థానిక సర్పంచ్ గురుమూర్తి గౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మిన్పూర్ సర్పంచ్ లింగారెడ్డి, నీరుడి మల్లేశం, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రమోహన్, మధు, రవి, వినోద్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలతో మానసిక ఉల్లాసం

మెదక్ రూరల్ సీఐ విజయ్



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను కలగజేస్తాయని మెదక్ రూరల్ సీఐ విజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, నేటి యువత స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి ఆటలను నిర్లక్ష్యం చేస్తున్నారని, క్రీడలను ఆడటం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, మధు, రేవంత్ ఉన్నారు.

పెద్ద చింతకుంటను అభివృద్ధి చేస్తా

సర్పంచ్ గుండె శివకుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ అన్నారు. మంగళవారం గ్రామంలోని ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 3 లక్షలతో ఎస్సీ కాలనీలో మురికి కాలువ నిర్మాణ పనులు, రూ. 17 లక్షలతో బీసీ కాలనీలోని కిందివాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులను సర్పంచ్ శివకుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో పలు వార్డుల్లో సీసీ రోడ్డు మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలన్నారు. అభివృద్ధిలో పెద్ద చింతకుంట గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు

సీసీ రోడ్లకు రూ.70 లక్షలు మంజూరి

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రానికి సీసీ రోడ్ల కోసం 70 లక్షలు మంజూరైనట్లు సర్పంచి అనూష లక్ష్మీనరసింలు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు .

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని విజయవంతం చేద్దాం

- దుబ్బాక చేరుకున్న సీఐటీయూ రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర

నవతెలంగాణ-దుబ్బాక

ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక గూడ్స్, టాక్సీ, ఆటో తదితర రంగాల్లో దేశంలో 20 వేల మందికిపైన పని చేస్తున్నారని, వీరికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్ ట్రాన్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రవాణా రంగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీని పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 3వ న ఖమ్మంలో ప్రారంభమైన సంఘర్షన యాత్ర మంగళవారం దుబ్బాక చేరుకున్నది. పురపాలిక కేంద్రంలో తెలంగాణ విగ్రహం సర్కిల్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాశ్రీకాంత్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం 2019ను సవరించాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం రవాణా అనేది రాష్ట్రాల పరిధిలో ఉండాలని, కేంద్ర ప్రభుత్వం ఎంవీయాక్ట్ 2019ను ముందుకు తీసుకువచ్చి మొత్తం రవాణా రంగాన్ని కేంద్ర గుప్పిట్లో పెట్టుకొని రాష్ట్రాలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ నూతన ఎంవి యాక్ట్ ప్రకారం అనేక రకాల చలానలు విధిస్తూ ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని దెబ్బతీస్తూ ప్రైవేట్ కార్పొరేట్ రంగానికి అప్పజెప్పే విధంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆర్టీసీ రక్షణ కోసం భారత రాజ్యాంగం ప్రకారం 1970లో సవరణ చేసిన ఎంవీయాక్ట్ 1988 సెక్షన్ 11కు రక్షణ కల్పించారని, 2019 చట్టంలో దాని గురించి ఏమి మాట్లాడకుండానే అప్పటివరకు ఉన్న పర్మిట్ విధానంలో మార్పులు చేస్తూ కాంట్రాక్టు, క్యారేజ్, స్టేజ్ క్యారేజీలను ఉన్న పరిమితులను నేషనల్ పర్మిట్‌గా మార్పు చేస్తూ ప్రైవేట్ వాహన యజమానులను కూడా ఆర్టీసీ లాగా స్టేజ్ గారేజ్ లాగా నడుపుకునే అవకాశం కల్పించారని అన్నారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర



ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా కార్యదర్శి కే గోపాలస్వామి, జిల్లా కోశాధికారి జి భాస్కర్, నాయకులు మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, మల్లేశం, యాదగిరి, కిషన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

4 సార్లు గెలిపిస్తే 400 ఎకరాలు సంపాదించుకున్న ఎమ్మెల్యే

- కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి
- డీసీసీ అధ్యక్షుడు కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-రామాయంపేట

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని ఇక్కడి ప్రజలు నాలుగు సార్లు గెలిపిస్తే 4 వందల ఎకరాల భూమి సంపాదించుకున్నారని, నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆరోపించారు. మంగళవారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమం సందర్భంగా పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు స్వగృహంలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున కార్యకర్తల బలం ఉందని, కార్యకర్తలకు ఏ అవసరమున్నా తాను అండగా ఉంటానన్నారు. మెదక్ నియోజకవర్గంలో 42 వేల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు, నర్సాపూర్ నియోజకవర్గంలో 38వేల సభ్యత్వాలు చేయడానికి కృషి చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26 నుంచి గడపగడపకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టి, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అధికారంలోకి వస్తే తాము చేసే పనులను ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలకు అయ్యే ఖర్చులు తానే భరిస్తానని, కార్యకర్తలకు ఆర్థిక సమస్యలు, వివిధ సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తాను టిఆర్ఎస్ పార్టీ కోవర్టు అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని, ఈ విషయాన్ని రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తనను కోవర్టు అన్న వారికి బుద్ధి వచ్చే విధంగా సమాధానం చెబుతానన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర రామాయంపేటకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధనకు మరొకసారి టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు నిరాహార



దీక్ష చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, పీసీసీ సభ్యులు మ్యాడం బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిళ్ల ఆంజనేయులు, రమణ, ప్రభాకర్, గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు శ్యామ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చింతల యాదగిరి, ఎంపీటీసీ నాగులతో పాటు పలువురు పాల్గొన్నారు.

రైతు సత్తయ్య ఆరోపణలో నిజం లేదు

- అర ఎకరం పట్టా భూమిని డబ్బులు ఇచ్చి కొనుగోలు చేశాం
- డబ్బుల కోసమే ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మా కుటుంబాన్ని వేధిస్తున్నారు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని యశ్వంతరావు పేట గ్రామ శివారులో సర్వేనెంబర్ 313 ఆ /2 లో రగ్గ 20 గుంటలు భూమి తమ భూమికి ఆనుకొని అదే గ్రామానికి చెందిన రైతు ఎర్రోళ్ల సత్తయ్యకు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేశామని మంగళపర్తి గ్రామానికి చెందిన మహిళ రైతు కాముగారి లక్ష్మీనరసమ్మ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో లక్ష్మీ నరసమ్మ కుమారుడు నవీన్ విలేకరులతో మాట్లాడారు. గత కొన్నేళ్లుగా ఎర్రోళ్ల సత్తయ్యకు చెందిన భూమి తమ భూమి పక్కనే ఉండడంతో కౌలుకు చేశామన్నారు. సత్తయ్యకు డబ్బులు అవసరం ఉండి 20 గుంటల భూమిని తమకు విక్రయించగా, కొనుగోలు చేశామన్నారు. గత సంవత్సరం మే 9 నెలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు కూడా అందజేశామన్నారు. ఇటీవల భూముల రేట్లు రెండింతలు కావడంతో తమకు అమ్మిన భూమికి ఆశపడి మరికొన్ని డబ్బులు చెల్లించాలని, లేదా భూమికి తిరిగి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు విషయంలో సత్తయ్యతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు రోజుకోమాట మాట్లాడుతున్నారన్నారు. తాము న్యాయబద్ధంగా పట్టా భూమిని కొని, రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయిన భూమిని లావాని పట్టాగా చిత్రీకరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో పట్టా భూమిని విక్రయించి ఇప్పుడు అసైన్మెంట్ ల్యాండ్ అనడం ఎంతవరకు సమంజసమన్నారు. విక్రయించిన విక్రయదారుడు ఎస్సీ వర్గానికి చెందిన వారైనందున, అన్యం పుణ్యం ఎరగని తమపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయిస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారులు విషయాన్ని గమనించి, తమకు న్యాయం చేయాలని కోరారు.

మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి

భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తాం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ భవన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వాస్తు కారణంగా నిర్మాణ పనుల్లో కొద్దిగా జాప్యం ఏర్పడిందని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. 4 కోట్ల నిధులతో మున్సిపల్ భవన నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అత్యాధునిక హంగులతో మున్సిపల్ భవనాన్ని నిర్మిస్తున్నామని భవన నిర్మాణం పూర్తి అయితే పట్టణ వాసులకు, సిబ్బందికి ఇబ్బందులు తీరుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, వైస్ చైర్మన్ నహీం, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, రామ్ చందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, సీనియర్ నాయకులు జగదీష్, నగేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు దండు దశరథ, ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం యాదవ్, నర్సింలు, సాగర్, రాకేష్ పాల్గొన్నారు.

చల్మెడ గ్రామంలో కార్డన్ సర్చ్

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 25 మోటార్ సైకిళ్లు దొరికినట్టు సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవడం కోసమే కమ్యూనిటీ కనెక్టివ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్తవారు వచ్చి నివాసం ఉంటున్నారా అని తెలుసుకోవడం కోసం, పాత నేరస్తుల గురించి చెక్ చేయడం కోసమే ఈ కమ్యూనిటీ కనెక్ట ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సరైన పత్రాలు చూయించి వాహనాలను తీసుకుని వెళ్ళాలని సూచించారు. దాదాపు సర్కిల్ పరిధిలో గల 5 పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్ఐలు, కానిస్టేబుల్ సిబ్బంది గ్రామంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామపంచాయతీ నుంచి రూ.75 వేలు, సర్పంచ్ నరసింహారెడ్డి రూ.50 వేలు, శ్రీనివాస ప్రసాద్ రూ.25000, ఉప సర్పంచ్ రూ.10,000 , తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్ రూ.20 వేలు, ఎంపీటీసీ బాల్‌రెడ్డి రూ.10 వేలు సీఐకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ గౌడ్, రంజిత్ కుమార్, కానిస్టేబుళ్లు రాజు రాథోడ్ , సాయిబాబా, నాగరాజు, రజాక్, నవీన్, మహేష్, బిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

పదో తరగతి విద్యార్థులను రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అన్నారు. రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లలో 30 శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న పదవ తరగతి పరీక్ష పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయం కానీ ఆబెక్టివ్ ప్రశ్నలు 2 మార్కుల 3 మార్కుల ప్రశ్నలకు ఏలాంటి ఛాయిస్ ఇవ్వలేదు. వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని పెట్టారు. ఈ పద్ధతి వలన సిలబస్ మొత్తం ఒకే పేపర్‌లో విద్యార్థులు రాయాలంటే సమయం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేయడం మూలంగా విద్యార్థులు పరీక్ష అంటే కఠినంగా ఉంటుందని ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ పరీక్ష షెడ్యూల్ ప్రతిరోజూ పరీక్ష ఉందని ఇది కూడా ఒత్తిడి పెంచుతుందన్నారు. ప్రతిరోజూ కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, దుర్గేష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఆర్ కె ప్రభు

నవతెలంగాణ-దుబ్బాక



తెలంగాణ పద్మశాలి సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన శ్రీరామ్ రామ కృష్ణ ప్రభును నియమించినట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. పద్మశాలి సమాజం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కస్తూరి సతీష్, కార్యవర్గ సభ్యులకు ఎస్ఆర్ కె ప్రభు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ మరకత మల్లికార్జున స్వామి జాతరలో ఘనంగా నాగవెల్లి


నవతెలంగాణ-నర్సాపూర్



పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు మంగళవారం ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం జరిగిన అనంతరం నాగవెల్లి కార్యక్రమాన్ని యాదవ సంఘం సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు నాగవెల్లి కార్యక్రమాన్ని ఒగ్గు కథ రూపంలో నిర్వహించగా పలువురిని ఆకట్టుకుంది. శ్రీ మల్లికార్జున స్వామిని పలువురు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, యాదవ సంఘం నాయకులు దేవేందర్ యాదవ్, రమేష్ యాదవ్, సురేష్ యాదవ్, తదితరులు ఉన్నారు,

ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన సీఐ

నవతెలంగాణ-రామాయంపేట



క్రీడా సంబరాల కార్యక్రమంలో భాగంగా రామాయంపేట పోలీస్ సర్కిల్ స్థాయి జూనియర్ ఫుట్‌బాల్ పోటీలను రామాయంపేట కళాశాల మైదానంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సహజమని, రెండిటిని సమానంగా తీసుకోవాలని సూచించారు. ఆటలతో ఆరోగ్యంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లు వస్తాయన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని సూచించారు. ఆటలు ఆడేందుకు తన వంతుగా ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకుడు, ఫుట్‌బాల్ కోచ్ బొంతల సత్యనారాయణ పాల్గొన్నారు.

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-హవేలీఘనపూర్



స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోవడంతో గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. హవేలీ ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జక్కన్న పేట్ గ్రామానికి చెందిన శీల నరసింహులు (60) ఈ నెల 7వ తేదిన ఇంట్లో స్నానం చేస్తూ ప్రమాదశాత్తు కిందపడిపోయాడు. తలకు బలమైన గాయమై రక్తస్రావం కావడంతో వెంటనే చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నరసింహులు మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు హవెలిఘనపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ఏఐ బేస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రమేష్ నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం నర్సాపూర్‌లో టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు సేవా రత్న అవార్డు గ్రహీత లకావత్ రమేష్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐ బేస్ నాయకులు సామ్య నాయక్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మన్నే లక్ష్మి ఇటీవల మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, సేవా రత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.4 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్ణాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, చెక్కల నర్సింలు, మహేష్ తదితరులున్నారు.



ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను మండల ఉద్యాన శాఖ అధికారి బాలాజి నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రాయితీలను ఆయిల్ పామ్ సాగు ద్వారా అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్, రైతులు కత్తుల సత్తిరెడ్డి, బెదురు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



మర్కుక్ పోలీసు స్టేషన్‌ను పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్ ఫైజల్ అహ్మద్

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీసు స్టేషన్‌ను ట్రైనీ ఐఏఎస్ ఫైజల్ అహ్మద్ మంగళవారం పరిశీలించి, పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం వ్యవసాయ క్షేత్ర పరిసరాలను, పోలీసు క్వార్టర్స్ ను సందర్శించారు. సీఎం వ్యవసాయ క్షేత్ర బందో బస్తును పరిశీలించారు. ఆయన వెంట గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, పోలీసులు ఆశోక్, భాస్కర్ తదితరులున్నారు.



ముప్పై పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధి ఐదో వార్డు బీడీ కాలనీలో నూతనంగా రూ.8.70 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆసుపత్రికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం నత్త నడకన సాగుతున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణ కాంప్లెక్స్ పరిశీలించారు. అంతకుముందు గుర్జకుంట గ్రామంలో ఇటీవల హత్యకు గురైన చేర్యాల జెడ్పీటీసీ శెట్టె మల్లేశం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ



కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి-శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్, వైస్ చైర్మన్ తాండ్ర నవీన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శనే..నైతిక విజయం

- బీపీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని క్రీడాకారులు సమానత్వంతో స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడమే నైతిక విజయమని మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 39వ బీపీఎల్ క్రికెట్ క్రీడా పోటీలను మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యానారాయణ, బీజేపీ దళిత మోర్చ నియోజకవర్గ అధ్యక్షుడు నాగారాజులతో కలిసి సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ప్రారంభించారు. గత 39 ఎండ్లుగా మండల కేంద్రంలో క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరేపల్లి మోహన్ ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, సీపీఐ(ఎం), సీపీఐ మండల కార్యదర్శులు తిప్పారపు శ్రీనివాస్, బోనగిరి రూపేశ్, బీఎస్పీ నాయకులు పెద్దోల్ల శ్రీనివాస్,స్వేరోస్ జిల్లా నాయకులు సురేశ్ కుమార్, ఉప్పలేటి బాబు, ప్రజా సంఘాల నాయకులు పర్శరాం, భూమయ్య, క్రికెట్ అసోషియేషన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

భాస్వరం కరిగించే జీవ ఎరువులపై అవగాహన

- దుక్కి మందులకు బదులు భాస్వరం కరిగించి జీవ ఎరువు వాడాలి



నవతెలంగాణ-తొగుట

దుక్కి మందులు వాడకుండా భాస్వరం కరిగించి జీవ ఎరువును వాడాలని వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో భాస్వరం కరిగించే జీవన ఎరువు పై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూమిలో నిలువ ఉండే భాస్వరం తగ్గించేందుకు జీవ ఎరువును వాడాలన్నారు. భాస్వరం కరిగించే జీవన ఎరువు ఒక లీటర్ మందును బాగా మాగిన 50 కేజీ పశువుల ఎరువులో కలుపుకొని ఎకరా విస్తీర్ణం పొలంలో చల్లాలని సూచించారు. రైతులు భాస్వరం అందించే ఎరువులు 20:20:0 లేదా డిఎపి ఎరువులు వాడకుండా ఖర్చు తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ రైతులు శేరిపల్లి కనకరాజు, అప్పన పల్లి నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మస్జిద్ కమిటీ మండలాధ్యక్షుడిగా మహమ్మద్ ఖలీల్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల మస్జిద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ ఖలీల్ ఎన్నికయ్యారు. మంగళవారం దుబ్బాక మండ లంలోని అన్ని గ్రామాల మజీద్ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో దుబ్బాక జామా మస్జిద్‌లో నూతన మండల మస్జిద్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. దుబ్బాక మండల మస్జిద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ సలీం, మొహమ్మద్ షాదుల్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ మక్బూల్, కార్యదర్శులుగా మొహమ్మద్ షాబుద్దీన్, మహమ్మద్ షాదుల్ సహాయ కార్యదర్శిగా మహమ్మద్ తాజుద్దీన్, క్యాషియర్‌గా మొహమ్మద్ జహంగీర్, గౌరవ సభ్యులుగా మహమ్మద్ షరీఫ్, మొహమ్మద్ అబ్దుల్ సత్తార్, మహమ్మద్ కౌసర్మియా మహమ్మద్ ఇస్మాయిల్ గౌరవ సలహాదారులుగా మహమ్మద్ అల్తాఫ్, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ హాజీ బాబాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

వరి నాట్లు వేసే రైతులు జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మల్చేర్ తండాలో వరి పొలాన్ని వ్యవసాయ విస్తానాధికారి శేఖర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో వరి నాట్లు వేసే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి పంటకు మోగి పురుగు ఆదిలోనే సోకి నాశనం చేస్తుందన్నారు. నాట్లు పూర్తయిన వారం రోజుల్లోపు వరి చనిపోవడం జరుగుతుందని తెలియజేశారు. కావున నాటు వేసిన రైతు పొలాల్లో ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి ఆరు కేజీల రేషన్ బియ్యం అందజేయాలి

- తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తున్న వ్యకాస సంఘం నాయకులు




నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రేషన్ కార్డు ద్వారా ప్రతి వ్యక్తికి 6 కేజీలు ఇస్తున్న బియ్యాన్ని ఐదు కేజీలు చేయడం సరైంది కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ కార్డులు ద్వారా 2,83,39,876 మంది ప్రజా పంపిణీ ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. వీరికి అన్ని విధాల సహకరించాల్సిన ప్రభుత్వాలు ఐదు కేజీలకు తగ్గించడం వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రూ.1032 కోట్లు మిగులుతున్నాయని పౌర సరఫరాల శాఖ ప్రకటన చేయటం దురదృష్టకరమని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కువ నిధులను కేటాయించి పేదల జీవన విధానాన్ని మెరుగుపరచాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అం 'వింద్, జాలిగపు శిరీష, కొండం సంజీవ్, కర్రోల్ల నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- మంత్రిని ఏఐఎస్బి విన్నపం



నవతెలంగాణ-కొండపాక

చేర్యాల మండల కేంద్రంలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్బి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావుకు ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు మాట్లాడుతూ చేర్యాలలో సుమారు ఇరవై కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయని, అందులో మూడు వేలకు పైగా విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి చదువు నిమిత్తం చేర్యాల పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తూ రవాణా చార్జీలు చెల్లించలేక చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హాస్టల్ వసతి ఉంటే విద్యార్థులు హాస్టల్‌లోనే వుంటూ చదువు కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఎమ్మెల్యే, మంత్రి చొరవ తీస్కొని విద్యార్థుల దృష్ట్యా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ విద్యార్థులకు న్యాయం చేసినవారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భోగి మనోహర్, ఎర్రోళ్ల అఖిల్, గుగులోతు రాహుల్, శివతేజ, రమేష్ నాయకులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న లైట్ మోటార్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో గజ్వేల్‌కు చెందిన డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ సభ్యులు ఐక్యంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం చిల్డ్రన్ ఆసుపత్రి సమీపంలో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం ఉన్నందున మరోచోట స్థలం చూసుకుంటే నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. గజ్వేల్ పట్టణంలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్‌కు స్థలం చూపాలని గజ్వేల్ ఆర్డీవో విజయేందర్ రెడ్డికి మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న స్థలంలో సైతం నిర్మాణానికి అనుమతిస్తే బాగుంటుందని మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. దీనిపై మంత్రి హరీశ్‌రావు సంబంధిత శాఖ అధికారులకు పరిశీలించాలని సూచించారు. డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సంస్థలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు పాషా, మహేందర్ రెడ్డి, జాంగిర్ రెడ్డి, నర్సింలు, భాస్కర్, కర్ణాకర్ చంటి, రాజు, భూపాల్ రెడ్డి, జోసఫ్, మల్లేష్, వెంకట్, హాజీ పాషా, నరేష్, ఐలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఈ నెల 18 నుంచి 22వ తేది వరకు జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం డి షఫీ కోరారు ఈ సందర్భంగా మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉండే చట్టాలను తొలగిస్తుందని ఆయన అన్నారు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టడం కోసం ఈ మహాసభలు వేదికగా మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల కనకయ్య, గూడరాజు రెడ్డి, సత్తయ్య, నర్సింలు, బుచ్చిరెడ్డి, భూమయ్య, విష్ణు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

రామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకా స్థాయి ముగ్గుల పోటీ



నవతెలంగాణ-గజ్వేల్

హిందువులు పవిత్రంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకా స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. ఈ పోటీలో మహిళలు ఎ4 సైజ్ పేపర్లో చుక్కలతో కూడి, తగు రంగులతో ముగ్గులు వేసి పోస్ట్ ద్వారా పంపాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు 50 మందికి కన్సోలేషన్ బహుమతులు ఉంటా యన్నారు. ముగ్గులనీ నెల 13 వ తేదిలోగా రామకోటి భక్త సమాజం, రామకోటి రామరాజు, ఇంటి నెం. 5-184, విద్యానగర్, గజ్వేల్, జిల్లా సిద్దిపేట-502278 అనే చిరునామాకు పంపాలన్నారు. అదేవిధంగా 9849847944 ఫోన్ ద్వారా కూడా పంపాలన్నారు.

పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు



నవతెలంగాణ ములుగు

ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులను రాబోవు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయుటకుగాను ఉపాధ్యాయులు వారి ఇండ్ల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. ఉపాధ్యాయులు నాలుగు బృందాలుగా విడిపోయి పదవ తరగతి చదువుతున్న 81 మంది విద్యార్థుల తల్లిదండ్రులను ములుగు, నర్సంపల్లి, మాసాన్ పల్లి, లక్ష్మక్క పల్లి, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో వారి ఇంటి వద్ద కలిశారు.ఇంటి వద్ద రాత్రి 7:00 నుంచి 10 గంటల వరకు అలాగే ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు విద్యార్థులను చదివించాలని ఉపాధ్యాయులు కోరారు. అలాగే ఉదయం పూట సరైన అల్పాహారం ఇచ్చి పంపాలని వారు తెలిపారు. విద్యార్థులకు ఇంటివద్ద ఎటువంటి డౌట్స్ వచ్చినా సంబంధిత సబ్జెక్టు టీచర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ మూడు మాసాలు బాగా కష్టపడి చదవగలిగితే ఉత్తమ గ్రేడ్‌లో తమ పిల్లలు పాస్ అవుతారని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. అలాగే ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి విధిగా హాజరై విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సహకరించవలసినదిగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు.మంత్రి హరీశ్‌రావు తల్లిదండ్రులను ఉద్దేశించి తమ పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించడానికి రూపొందించిన కరపత్రాన్ని కూడా తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్నాథ్ రావు, భూజాత, నాగరాణి, జ్యోతి, శైలజ, వీణ, మధుమతి, అనిత, రవీందర్, సత్య విజయ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థులు చదవాలి



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని అది సాధించే వరకు శ్రమించాలని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. మంగళవారం రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన తెలంగాణ సాంఘిక శాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల పోటీలలో వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.అఖిల రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థి అఖిలను, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డిలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో వడ్డేపల్లి పాఠశాల పేరును తీసుకువచ్చినందుకు అలాగే ఇంకా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, చదివిన పాఠశాలకు పేరు తీసుకురావా లని సూచించారు. విద్యార్థులు సృజనా త్మకతతో చదివి వారి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థి దశ నుండే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నర్సింగారావు, తులసీదాస్, మెట్టయ్య, వరప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ ఆరోగ్య సేవలు ప్రజలకు ఎంతో మేలు

నవతెలంగాణ-దౌల్తాబాద్

ఏసీడీ ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక సర్పంచ్ కళాలి చిత్తారి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం వైద్యానికి కోట్లాది రూపాయల ఖర్చు చేస్తూ గ్రామస్థాయి వరకు ఆరోగ్య సేవలను తీసుకెళ్లే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది చేసే వైద్య పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే వేలాది రూపాయల ఖర్చవుతాయన్నారు. అందుకోసం ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కొంతమందికి అవగాహన లోపం మూలంగా ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నట్లయితే వేలాది రూపాయలు నష్టపోతారని ఆయన తెలిపారు. అలాకాకుండా మన గ్రామం వచ్చిన వైద్య సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వం ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ గౌని నాగరాజు గౌడ్, పబ్లిక్ హెల్త్ నర్స్ గీతా భవాని, ఏఎన్ఎం శారద, ఆశా వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీ ఐ టీ యూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్‌లో రవాణా రంగ కార్మికుల యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న డీసీఎం, ఆటో, లారీ బస్సు కారు డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రవాణా రంగ సంఘర్షణ యాత్ర బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ కు చేరుకుంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు. నిత్యం ప్రయాణికులతో పాటు నిత్యావసర సరుకులు వివిధ ప్రాంతాలకు చేరవేయడంలో డ్రైవర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 2019ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హవాన వెహికల్ అడ్డాలు ఏర్పాటు చేయాలని, అంతరాష్ట్ర పర్మిట్లు స్థానికంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సాదక్, కరీం, హాజీ, కర్ణాకర్, యాదగిరి, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- మొదటి బహుమతి రూ. 51,111
- ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

అంతరించిపోతున్న సాంప్రదాయాలకు పునర్ వైభవం తీసుకురావడానికి, తెలుగింటి ఆడపడుచులకు పండుగ వాతావరణం నెలకొల్పడానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజు తమ ఇంటి ముంగిట్లో చుక్కల ముగ్గు వేస్తూ, ఒక నిమిషం వీడియోతో పాటు, ముగ్గు పూర్తయ్యాక ముగ్గుతో పాటు ఒక సెల్ఫీ ఫోటోను వాట్సప్ నెంబర్ 7997707172కు తమ చిరునామాతో పాటు పూర్తి వివరాలను పంపించాలన్నారు. అందమైన ముగ్గులను ఎంపిక చేసి ఆకర్షణీయమైన బహుమతులను అందజేయడం జరుగు తుందన్నారు. నియోజకవర్గంలోని ఆడపడు చులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి బహుమతిగా రూ. 51,111 నగదు, రెండవ బహుమతి గా (ఇద్దరికి) రూ. 25,111 నగదు, మూడవ బహుమతిగా (పది మందికి) రూ. 11,111 నగదు, నాలుగవ బహుమతి గా (ఇరువై మందికి) రూ. 5,111 నగదుతో పాటు వంద మంది ఆడపడుచులకు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. సేవ కార్యక్రమాలకు మా ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.

టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా క్యాలెండర్, డైరీని సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయాల మంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని మన జిల్లా కైవసం చేసుకోవడం మనందరికీ తెలిసిన విషయమే, మరొకసారి ఆస్థానాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడాలన్నారు. టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్, తప్పెట్ల యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు సి. చంద్రారెడ్డి, జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, జిల్లా కార్యదర్శులు జి.వెంకట కిరణ్, కె.కనకరాజు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.కృష్ణ, జె. నర్సింలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహాసభల సూచికంగా సీఐటీయూ జెండావిష్కరణ



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని వెలికట్ట గ్రామంలో సీఐటీయూ జెండాను మండల కార్యదర్శి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, అమ్ముల బాల్ నర్సయ్య బర్మ కొమురయ్యలు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఈ నెల 18 నుంచి 22వ తేది వరకు జరిగే మహాసభలు వేదికగా మారుతాయన్నారు. అఖిలభారత మహాసభల సూచికంగా సీఐటీయూ జెండాలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉండే చట్టాలను తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. మహాసభల జయప్రదం కోసం కార్మికులు, కార్షకులు శ్రేయోభిలాషులు, ప్రజా ప్రతినిధులు, సహకరించాలని కోరారు. సీఐటీయూ నాయకులు కె. కనకయ్య, ఎర్రబోయిన కనకయ్య, అమ్ముల సాయిలు, మెరుగు నర్సింలు, సింగపాక పోశయ్య, అమ్ముల భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం విజయవంతం చేద్దాం

- మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18వ తేది నుంచి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో పట్టణంలో విజయవంతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కోరారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మెప్మా, ఆర్ పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, కౌన్సిల్ సభ్యుల సహకారంతో సిద్దిపేట పట్టణంలో కంటి వెలుగు పథకం విజయవంతం చేయాలని సూచించారు. రెండు రోజుల ముందు నుంచే ప్రచారం నిర్వహించాలని, ఆటోల ద్వారా మైక్ అనౌన్స్‌మెంట్ చేయాలని, ప్రతి వార్డులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించే తేది, సమయంతో కూడిన టోకెన్‌లు పంపిణీ చేయాలన్నారు. రోజుకు 400 మంది ఒకేసారి వస్తే అసౌకర్యం కలిగే అవకాశం ఉన్నందున గంటకు 70 మంది వచ్చేలా ఉదయం 9 నుంచి 1 వరకు 200 మంది, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు 200 మంది వచ్చేలా ప్రజలను శిబిరానికి తీసుకురావాల్సిన బాధ్యత ఆర్‌పీలదేనన్నారు. 100 పని దినాలలో ఈ కంటి వెలుగు కార్యక్రమం పూర్తి చేయాలని, ముందస్తు ప్రణాళికలతో అన్ని వార్డులలో వైద్యనిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన క్యాంపులో టెంటు, కుర్చీలు, బెంచీలు, త్రాగు నీరు, విద్యుత్ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజు శిబిరానికి వచ్చిన వారి వివరాలు తప్పనిసరిగా నోడల్ ఆఫీసర్ మహేష్‌కు అందచేయలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కట్కూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-అక్కన్నపేట


అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉల్లెంగుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్య క్షులుగా గొల్లెనా సదానందం, కార్యదర్శిగా సం పంగి కుమార్, జనరల్ సెక్రటరీగా కాశబోయిన సమ్మయ్య, యూత్ అధ్యక్షులుగా ఆనంద్, గంగరబోయిన సమ్మయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కట్కూరు సిం గిల్ విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి హాజరయ్యారు. ఎన్నిక అనంతరం రాజు మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీని నియోజకవర్గంలో ముందుకు తీసుకెళ్తానని, ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

పిట్స్‌తో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సంగారెడ్డి

అకస్మాత్తుగా పిట్స్ రావడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సంగారెడ్డి పట్టణంలో మంగళవారం జరిగింది. పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం దగ్గర ఉన్న టీఎన్జీవో భవన్ పక్కన సుమారు 30-35 ఏండ్లు ఉన్న ఓ వ్యక్తికి అకస్మాత్తుగా పిట్స్ వచ్చి కిందపడిపోయాడు. స్థానికులు గమనించి 100కి సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటినా సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే వ్యక్తి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, పింక్ కలర్ టీ షర్టు వేసుకున్నాడు. ఎవరైనా అతడిని గుర్తిస్తే వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333 లేదా పట్టణ సీఐ 87126 56718 నంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.



మాభూమి మాకి ఇప్పించండి



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్ద చెల్మడ గ్రామానికి చెందిన నల్లోల రాజమ్మ భర్త పాపయ్యకు చెందిన 101/ఈ సర్వే నెంబరు గల ఒక్క ఎకరా పద్దెనిమిది గుంటల భూమిని.. యాకమెవ్ పవర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, సోలార్ యాజమాన్యం ఆక్రమించిందని బాధితులు వాపోయారు. ఈ విషయాన్ని 2014 నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ విషయాన్ని తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆర్ఐ రవీందర్ మంగళవారం బాధితులతో మాట్లాడారు. సంక్రాంతి పండగ తర్వాత సర్వే చేసి వాళ్ళ భూమి వాళ్ళకి ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్టు బాధితులు తెలిపారు తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ యాదవ్, మునిపల్లి కార్యదర్శి జగదీశ్వర్, వీరన్న, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్, నాగిలిగిద్ద మండలాలకు చెందిన లబ్దిదారులకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలా మారిందన్నారు. దీంతో పేదలు మెరుగైన వైద్యాన్ని పొందగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నరసింహరెడ్డి అన్నారు. రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని మంగళవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెబుతూ.. పత్రికా పకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. దీంతో రైతులు అప్పులతో ఇబ్బందులు పడుతున్నారాన్నరు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు అమలు చేయాలన్నారు.లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్య క్షులు రాజయ్య, నాయకులు శ్రీనివాస్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల్లోకి బస్సు..

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాలకు నర్సాపూర్ డిపో నుంచి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో నూతన బస్సును ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమని నల్లవల్లి ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నూతన బస్సును ఆనందోత్సవాలతో ముస్తాబు చేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ దోమడుగు శంకర్, ఉప సర్పంచ్ కొరివి శంకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వెలుగుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రేపు(గురువారం) కంటి వెలుగు పై అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులైన ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ మెంబరు, పి హెచ్ సి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొనాలని కోరారు.



బడి బయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని న్యాల్‌కల్ హద్నూర్, చాల్కి, రేజింతల్‌లో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 14 ఏండ్లు ఉన్న ఉండి.. బడికి రాని పిల్లలను గుర్తించడానికి మంగళవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మారుతి రాథోడ్ మాట్లాడుతూ.. పాఠశాల హెచ్ఎంలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండల రిసోర్స్ పర్సన్ రవి కుమార్, మాణిక్, రేజింతల్ పాఠశాల హెచ్ఎం లాలయ్య సఫియా సుల్తానా, తస్లీమ్ బేగం, తల్లిదండ్రులు ఉన్నారు.



రైతుల భూ సమస్యను వెంటనే పరిష్కరించండి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ రెవెన్యూ భూ సమస్యను తాహసిల్దార్ సుజాత ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారించాలని ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్, సర్పంచ్ దోమడుగు శంకర్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి చేయూత నివ్వండి

నవతెలంగాణ-సంగారెడ్డి

పరిశ్రమలు సిఎస్ఆర్‌నిధులు అందజేసి జిల్లా అభివృద్ధికి చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశ్రమల యామాన్యాలను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాజర్షి షాతో కలిసి జిల్లాలోని క్లస్టర్ 5లో గల వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత సిఎస్ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులను అందించి జిల్లా అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. టర్న్ ఓవర్ ప్రాఫిట్‌లో రెండు శాతం సిఎస్ఆర్ కింద నిధులను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలని తెలిపారు. కంపెనీ యాక్ట్, సిఎస్ఆర్ గైడ్లెన్స్ విధిగా పాటించాలని కోరారు. సిఎస్ఆర్‌లో ఏ పనులు చేపట్టినా, సమాచారాన్ని జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు ముందుగా తెలియచేసి, కలెక్టర్ ఆమోదం తీసుకోవాలని సూచించారు. సిఎస్ఆర్ నిధులు సముచిత మార్గం ద్వారా ఖర్చు చేయాలన్నారు. ఆయా పరిశ్రమల ఆధ్వర్యంలో జరిగిన పనుల వద్ద కంపెనీ



పేరుతో బోర్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ మనోహర్, జిల్లాలోని క్లస్టర్ 5 లో గల హెటిరో గ్రూప్స్, హానర్, హానర్ ల్యాబ్స్, ఏఈటి లేబరేటరీస్, వీర్ కెమిక్స్ అండ్ ఎరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హారిక డ్రగ్స్ ప్రై. లిమిటెడ్, క్లివిన్ వర్ద్, ఐడిఏ బొల్లారం, నై మడ్ ల్యాబ్స్, మెట్రోచం ఏ పి ఐ ప్రైవేట్ లిమిటెడ్, సాయి లైఫ్ సైన్సెస్, వివిన్ డ్రగ్స్ అండ్ ఫార్మసుటికల్స్‌తో పాటు తదితర పరిశ్రమల ప్రతినిధులు, సిఎస్ఆర్ నిధుల పర్యవేక్షణ కమిటీలోని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు



నవతెలంగాణ-కల్హేరు

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు నిర్వహి ంచిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం అవగాహన సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అందత్వ నివారణ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. తర్వాత వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో రూ.20 లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జడ్పిటిసి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు, జీపులకు అడ్డా స్థలం కేటాయించాలి



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో అద్దె కారులు, జీపులు నిలుపుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట డ్రైవర్ల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో కార్లు, జీపులను నిలబెట్టేందుకు అడ్డా స్థలం లేక డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుమారుగా 200 పైన కుటుంబాలు డ్రైవర్ వృత్తినే నమ్ముకుని జీవనాన్ని వెళ్లదీస్తున్నాయన్నారు. కాగా వాహనాలు నిలపడానికి స్థలం లేక అనేక డ్రైవర్స్ ఇబ్బందులకు, చీత్కారాలకు గురవుతున్నారని వారన్నారు. వారికి శాశ్వత స్థలం కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్.. వెంటనే స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని.. రేపటిలోగా పరిశీలనకు అధికారులను పంపుతామని హామీ ఇచ్చారు. శ్రీ సాయి లైట్ మోటర్ డ్రైవర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు తబరేజ్, బస్వరాజ్, ఖాతర్, బకాశ్, శ్రీకాంత్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-జోగిపేట

ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెలించాలని.. 317 ఉత్తర్వుల ప్రకారం భార్యాభర్తలను ఒకే జిల్లాలో విధులు నిర్వహించటానికి వీలుగా బదిలీ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్ డిమాండ్ చేశారు. మంగళవారం జోగిపేట ఉపకోశాధికారిని కలిసి ఉపాధ్యాయుల వివిధ పెండింగ్ బిల్లులమీద చర్చించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లల పెండ్లిళ్ల, ఆసుపత్రుల ఖర్చులు, గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న జీపీఎఫ్ రుణాలు మరియు చివరి చెల్లింపులు మేనెల నుంచి పెండింగులో ఉన్నాయని, టిఎస్‌జిఎల్ఐ చెల్లింపుల విషయంలో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు కరువు భత్యాలు ఇంత వరకు చెల్లించడం లేదన్నారు. అనారోగ్యం సంభవిస్తే ఆసుపత్రుల్లో



ఖర్చు చేసుకున్న ఉపాధ్యాయుల మెడికల్ రేయంబర్స్ మెంట్ బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ సాయిలు చారీ, మండల అధ్యక్షులు చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సర్ఫరాజ్ అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అజీమ్, కార్యదర్శి మహమ్మద్ సిరాజ్, రఘురామ్ రెడ్డి పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి కనబర్చాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని లింగమయ్య కాలనీలో కె.ఎస్.జి యువసేన సభ్యుడు నాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. పోటీల్లో విజయం సాధించిన విజేతలకు తన సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు , రెండో స్థానం నిలిచిన జట్టుకు రూ. 25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కనబర్చాలన్నారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. శ్రద్ధతో చదువుకోవడంతో పాటు క్రీడలకు సమయం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ శశిధర్ రెడ్డి, మున్నా, నాయకులు సుధాకర్, దుద్యాల రవీందర్, సత్యనారాయణ, మన్నె రవీందర్, విజయ్, మహేష్, ఈశ్వర్ రెడ్డి, మల్లేష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలో చాయిస్ ప్రశ్నలు 30శాతం పెంచాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లలో 30శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాలని.. ప్రతీరోజు కాకుండా రోజు తరువాయి రోజు పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ జిల్లా కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేసి .. అనంతరం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షల్లో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయమే అయినప్పటికీ.. ఆబెక్టీవ్‌లు అయిన 2 మార్కుల, 3 మార్కుల ప్రశ్నలకు ఎలాంటి ఛాయిస్ ఇవ్వలేదన్నారు. వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని నిబంధన పెట్టారన్నారు. ఈ పద్ధతితో సిలబస్ మొత్తం ఒకే పేపర్‌లో విద్యార్థులు రాయడానికి సమయం సరిపోదన్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనా సమయంలో ఆన్‌లైన్‌లో సరిగ్గా డిజిటల్ విద్య అందుబాటులో లేని సమయంలో చదువుకోవడం మూలంగా సరైన అభ్యాసన లేదన్నారు. ఈ పరిస్థితి దృష్ట్యా



కనీసం ఛాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్ట పోతామన్నారు. ఉన్నత విద్యలో ఛాయిస్ ఉంది, ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి పరీక్షలు ఛాయిస్ ఇస్తున్న పదో తరగతికి ఎందుకు ఈ నిబంధన పెట్టారో బోర్డు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. దీనికి తోడు ఈ పరీక్ష షెడ్యూల్ ప్రతిరోజూ పరీక్ష ఉందని ఇది కూడా ఒత్తిడి పెంచుతుంద న్నారు. ప్రతిరోజూ కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వ హించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్య క్షులు మహేష్, పాండు, సాయి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి కార్యకర్తల నుంచి అధికారుల వరకూ అందరూ పార్టీలకతీతంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి 2వ విడత కంటి వెలుగు కార్యక్రమ సమీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుటారన్నారు. ఈనెల 18న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా క్యాంపులు నిర్వహించే చోట్ల అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. కంటి వెలుగు నిర్వహించేందుకు అవసరమైన క్యాంపు ఏర్పాట్లన్నీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో అనుబంధశాఖలు సమన్వయంతో పనిచేసి



ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. జెడ్పి సీఈఓ ఎల్లయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా.. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆర్డిఓ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకాల్ సుభాష్ గుప్తా, జడ్పిటిసి స్వప్న భాస్కర్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, నియోజకవర్గ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతంను సందర్శించిన జర్మనీ ప్రతినిధి బృందం



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం జర్మనీ నుంచి వచ్చిన సమాజ సాధికారత గ్రామీణ సంస్థ (రోజ్) ప్రతినిధులు రాబర్ట్ ఫెల్లెనెర్, డైట్ మార్‌తో పాటు భారతీయ ప్రతినిధులు-రోజ్ అధ్యక్షుడు వి.శేషయ్య ఉపాధ్యక్షుడు వె.వి.రావులు సందర్శించారు. ఈ బృందం గీతం గ్రంథాలయం, శివాజీ ఆడిటోరియంలను సందర్శించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్త డాక్టర్ పీపీ నాగేంద్రకుమార్ ఈ పర్యటనను సమన్వయం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు టెక్నాలజీ ల్యాబ్, సోలార్ సిస్టమ్ తొలుత, రోజ్ బృందం రుద్రారంలోని ఉన్నత పాఠశాలకు బహుకరించిన పది హెచ్ పి కంప్యూటర్లతో కూడిన టెక్నికల్ లాబ్, 3 కేవీ సౌర విద్యుత్ వ్యవస్థను రాబర్ట్ ఫెల్లెనెర్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కంప్యూటర్ విద్యాబోధన కోసం ఓ స్థానిక వాలంటీరు, నెలకు పది వేల రూపాయల వేతనంతో ఏర్పాటు చేశారు. తాము ఇచ్చిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో పైకి రావాలని ఆ బృందం ఆకాక్షించింది. మేఘావృతం అయినప్పుడు కూడా విద్యుత్తు ఉత్పత్తి చేయగల సౌర ఫలకాలను తాము అమర్చామని, అదనపు విద్యుత్‌ను గ్రిడ్కు అనుసంధానించామని, తద్వారా కొంత మొత్తం ఆదాయం కూడా పాఠశాలకు తిరిగొస్తుందని వారు చెప్పారు . వచ్చే ఏడాది కుట్టు మిషన్లు, కుట్టు పని నేర్పించే శిక్షకుడితో పాటు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తామని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య రోజ్ బృందం హామీ ఇచ్చింది. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోసర్పంచ్ సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ యాదయ్య, పలువురు గ్రామ పెద్దలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు . ఎన్సీసీ అధికారి శంకర్ ఆధ్వర్యంలో ఎన్సీసీ డ్రెస్లో ఉన్న విద్యార్థులతో ఏర్పాటుచేసిన స్వాగతం కార్యక్రమం, పలు శాస్త్ర (సైన్స్) విషయాలను ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన రంగవల్లులు రోజ్ బృందాన్ని ఆకట్టుకున్నాయి.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సదాశివపేట సీపీఐ కార్యాలయం ఎదుట మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ భీమ్రావు పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బికేఎంయు జిల్లా కార్యదర్శి ఎం.తాజుద్దీన్ మాట్లాడుతూ.. ప్రతియేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని.. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేస్తారన్నారు. ఇందుకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి



షఫీ, మండల పార్టీ సభ్యులు శంకరప్ప, పట్టణ కార్యదర్శి. వినోదం, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మి, రమేష్, ఏం రాధిక, రమేష్, సంధ్య, బుజ్జమ్మ పూలమ్మ, అన్నుజ, మరియమ్మ, సంధ్య యాకోబు తదితరులు పాల్గొన్నారు.

261 సర్వేనెంబర్ లబ్ధిదారులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో గల అర్హులైన రైతులకు పట్టాపాసు పుస్తకాలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. అన్నారం పంచాయతీ పరిధిలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 261 సర్వేనెంబర్‌లోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి.. అర్హులైన ప్రతీ ఒక్కరికి పట్టాపాసు పుస్తకాలు ఇచ్చేంత వరకు తమవంతు పోరాటం చేస్తూనే ఉ ంటామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ను త్వరలో తీసుకువచ్చి రైతుల పక్షాన నిలుచుంటామన్నారు. సమస్య పరిష్కరించకపోతే త్వరలో భారీ ఎత్తున ధర్నాను చేస్తామని హెచ్చరించారు. కానుకుంట ఉపసర్పంచ్ పలుగు గోవర్ధన్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు నర్సపల్లి రాజిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు కావలి ఐలేష్, అన్నారం బూత్ అధ్యక్షుడు దప్పు శ్రీనివాస్, శివరాత్రి రాజు, ఉదయ్ కుమార్, నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై విస్తృత అవగాహన పెంచండి

నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 18 నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలంటూ పలువురు ప్రజా ప్రతినిధులు అధికార యంత్రంగానికి సూచించారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్, డీఎల్‌పీఓ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాములు, ఎంపీఓ, సంతోష్, స్థానిక పీహెచ్ సి.డాక్టర్ నిహారికలు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో విస్తృతమైన అవగాహన కల్పిస్తా కంటి వెలుగు కార్యక్రమాలను విజయవంతం చేయాల



న్నారు. ఈనెల 18 నుండి జూన్ మాసం 9వ తేదీ వరకు కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. డా.తారక కోమల్, ఎంపిహెచ్ఓ శివ తేజ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మైలాన్ పరిశ్రమ మృతులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిన్నారం మండలంలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడలో గల మైలాన్ యూనిట్-1 పరిశ్రమలో గత ఆది వారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందిన విషయం విధితమే. కాగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లిం చాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య ంతోనే ముగ్గురి నిండు ప్రాణాలు పోయాయని వాపో యారు. పరిశ్రమల్లో ప్రభుత్వం లేబర్ అధికారులు, సెఫ్టీ అధికారులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. తక్షణమే సదరు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కేరళ, తమిళనాడు తరహాలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణలో కూడా కేరళ, తమిళనాడు తరహాలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మునిపల్లి డిప్యూటీ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి.కుమార్ మాట్లాడుతూ.. ప్రజా పంపిణీలో ఆరు కిలోల రేషన్ కోటాను ఐదు కిలోలుగా ఇవ్వడం సరైనది కాదని,



ముందు మాదిరిగానే 6 కిలోలు ఇవ్వాలన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని మధ్యతరగతి ప్రజలు ప్రజా పంపిణీ వ్యవస్థ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తారన్నారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా 14 రకాల నిత్యవసర సరుకులు తక్కువ ధరకే ఇవ్వాలని, తమిళనాడు ప్రభుత్వం మాదిరిగానే 25 కేజీల బియ్యం ఉచితంగా ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు నగేష్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే నేషనల్ సేవా పురస్కార్ అందజేత

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని పరివేద గ్రామానికి చెందిన నాలుగవ వార్డు సభ్యురాలు నాగెల్లి సౌజన్య అశోక్ దంపతులకు సావిత్రిబాయి పూలె నేషనల్ సేవా పురస్కార్ అవార్డు కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలె జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు పండ్లు, కూరగాయలు అందించడంతో పాటు పలు సేవ కార్యక్రమాలు చేపట్టినందుకు గాను ఈ అవార్డును అందజేశారన్నారు. ఈ అవార్డుతో మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. అవార్డు రావడంపట్ల గ్రామస్థులు అభినందించారు.



పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



నవతెలంగాణ-కోహెడ

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరికి బాధ్యతని తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్తబుట్టలో వేయాలని బస్వాపూర్ గ్రామ సర్పంచ్ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి నీహారిక గ్రామస్థులకు సూచించారు. మంగళవారం గ్రామంలో తడి, పొడి చెత్తను వేరు చేసే పద్ధతిని ప్రజలకు అవగాహన కల్పించారు. రెండు డబ్బాలలో ఒకదానిలో తడి చెత్తకు సంబందించినవి, మరొక డబ్బాలో పొడి చెత్తకు సంబంధించిన ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, గాజు పెంకులు, బ్యాటరీలు, తదితర భూమిలో కరగని ఇతర వ్యర్థ పదార్థాలను వేరుచేసి ఇచ్చే విధంగా ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన చెత్త ట్రాక్టర్ ట్రాలీలో వేసి ఇంటి యజమానులు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించి స్వచ్ఛత కోసం కషి చేయాలని సూచించారు. గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు డెయిరీలోన్స్ అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో కరీంనగర్ మిల్క్ ప్రోడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో మంజూరైన డైరీ లోన్‌లను రైతులకు మంగళవారం ఫ్యాక్స్ ఛైర్మన్ దేవేందర్‌రావు చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 మంది రైతులకు 10 లక్షల ఎనభై వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. మండలంలో రైతులు డైరీ లోన్స్, షిప్ లోన్స్, మార్టిగేజె లోన్స్ అవసరమైనట్లయితే కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో ముంజ మల్లికార్జున్, డైరెక్టర్ బానోతు బాలు, మిల్క్ డైరీ అధ్యక్షుడు లావుడ్య లకపతి, రైతులు లావుడ్య దేవేందర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని సూరంపల్లి గ్రామంలో బడి బయట పిల్లల ను బడిలో చేర్పించే సర్వే కార్యక్రమం మంగళవారం చేపట్టామని సీఆర్పీ బండి రాజు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సూరంపల్లిలో విద్యార్థిని పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో సూరంపల్లి ఆశ వర్కర్ ఏఎన్ఎం సిఆర్పి రాజు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన లావణ్యకు పురిటి నొప్పులు రావడంతో మంగళవారం 108 వాహనానికి సమాచారం అందించారు. దౌల్తాబాద్ 108 అంబులెన్స్ గ్రామానికి చేరుకొని సిద్దిపేట హాస్పిటల్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికమవడంతో ఆంబులెన్స్ సిబ్బంది కాన్పు చేశారు. పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. తల్లీబిడ్డను సిద్దిపేట ఎంసీహెచ్ హాస్పిటల్‌కు తరలించారు. అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ భాను, పైలట్ నర్సింలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పునీత్ సాగర్

నవ తెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పునీత్ సాగర్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్‌సీసీ కేర్ టేకర్ సంధ్య ఆధ్వర్యంలో 30 మంది కేడెట్లు కోమటి చెరువులోని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీతారాములు మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందుండాలని, ప్లాస్టిక్ వంటి హాని కారక వాడకాన్ని తగ్గించి, భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి కావలసిన జాగ్రత్తలను తీసుకొని, ముందు తరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు. ఎన్ సి సి విభాగం చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

కూడవెల్లి జాతర టెండర్లకు ఆహ్వానం

నవ తెలంగాణ-దుబ్బాక

దక్షిణ కాశి గా పేరుగాంచిన కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో ఈనెల 21 నుండి 5 రోజులపాటు జరిగే మాఘమాస జాతరకు సంబంధించిన టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విశ్వనాధ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొబ్బరికాయలు,పులిహోర లడ్డు ప్రసాదాల తయారీ, నూనె గురుగులు,ప్యాలాలు పుట్నాలు, కళ్యాణ మండపంతోపాటు పూల డెకరేషన్,భక్తుల క్యూ లైన్లు,సీసీ కెమెరాలు అమర్చుట,దేవాలయ గోడలకు రంగులు వేసుట వంటి టెండర్ ప్రక్రియను ఈనెల 12న మధ్యాహ్నం 12:30 గంటలకు అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామంలో గల కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో టెండర్ బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు.టెండర్ లో పాల్గొనగోరు అభ్యర్థులు రూ.200 టెండర్ ధర అలాగే డిపాజిట్ చేయాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్ కు వెళ్లిన యువకులు

నవ తెలంగాణ - సిద్దిపేట

జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా హుబ్లీ-దర్వాడ్ లో జరిగే 26వ నేషనల్ యూత్ ఫెస్టివల్ కు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి 33 మంది యువతీ యువకులు వెళ్తున్నారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మూల రంజీత్ రెడ్డి ,కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా కార్యాలయం అధికారి బేతి భాస్కర్, టిఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ, యువజన సంఘ సభ్యులు నరసింహులు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హబ్సిపూర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు రూ.50 లక్షలు మంజూరు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

గతేడాది డిసెంబర్ 30న దుబ్బాక లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మంత్రి హరిష్ రావ్ దృష్టికి మెదక్ ఎంపీ , హబ్సిపూర్ జ్యోతిభాపూలే గురుకుల ప్రధానోపాధ్యాయురాలు పలురకాల సమస్యలను తీర్చాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఐతే మంగళవారం గురుకుల పాఠశాల అభివృద్ధికి సంబంధించిన 50 లక్షల ప్రొసీడింగ్ కాపీని మెదక్ ఎంపీకి, దుబ్బాక ప్రజా ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ వెంట దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాసం ,నమిలే భాస్కర్ తదితరులు ఉన్నారు

బస్టాండ్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి

నవ తెలంగాణ- గజ్వేల్

బస్టాండ్ నిర్మాణ పనులు శర వేగంగా పూర్తి చేయాలని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం గజ్వేల్ లో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు, త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్న గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పట్టణంలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడల్ బస్టాండ్ నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ప్రజ్ఞాపూర్, గజ్వేల్ పట్టణాల్లో నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే అన్నారు. ప్రజ్ఞాపూర్ బస్టాండ్ కు మూడు కోట్ల 81 లక్ష, గజ్వేల్ బస్టాండుకు రెండు కోట్ల 56 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీవో విజేందర్రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవాజ్, మతిన్, విరాసతు. కనకయ్య, డి ఎం సురేఖ పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. వార్డులో ఇప్పటికే కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి నేతత్వంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలు తీసుకోలేదన్నారు. వైద్య, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ సహకారంతో కార్యక్రమాన్ని వార్డులో ముందుకు తీసుకెళ్తామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివద్ధి శరవేగంగా జరుగుతుందని ఆయన చెప్పారు. ఇటీవల వార్డుకు నిధులు మంజూరు చేశారని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. సీసీ రోడ్లు వేసిమురికి కాలువలు నిర్మాణాలు చేపట్టమన్నారు. ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వార్డులో అండర్ డ్రైనేజీ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల ప్రజలకు కొంత ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షమే అండర్ డ్రైనేజ్ ఇంటి కలెక్షన్లు ఇవ్వాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ పార్టీదే భవిష్యత్



నవతెలంగాణ-గజ్వేల్

రానున్న భవిష్యత్ అంతా బీఆర్ఎస్ పార్టీదే అని, ఇందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ యూత్ నేత గుంటుకు రాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభ తెలంగాణ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కషితో గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి అందుతున్నాయని ఈ విషయంపై ప్రచారం చేస్తున్నామన్నారు. కెసిఆర్ కిట్టు. రైతు బీమా, రైతు బంధువు, అసలు పింఛని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తదితర పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మంది వరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19 వార్డు అన్ని రంగాల్లో అభివద్ధి పరుస్తున్నమని ఆయన చెప్పారు. ఇటీవల సిసి రోడ్లకు మురికి కాల్వలకు నిధులు మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.

కొండపోచమ్మ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

కొండపోచమ్మ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, చైర్మన్ రంగారెడ్డి కృషితో దేవాలయ అభివృద్ధికి తనవంతు కషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యేగా ఉండడమే తమ అదృష్టమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ అభివద్ధిపై దష్టి పెట్టలేదని ఆయన చెప్పారు. రానున్న కాలంలో మరింత అభివద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

గురుకుల విద్యార్థులకు జాగృతి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దడలో గల తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులకు జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థులకు స్టడీ చైర్ లు కొనుగోలు చేయడం కోసం పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెదక్ నియోజకవర్గంలో సీసీ రోడ్లకు రూ.15.90 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ నియోజకవర్గంలోని మెదక్, హవేళిఘనపూర్, పాపన్నపేట, రామాయంపేట, శంకరంపేట (ఆర్), నిజాంపేట్, నార్సింగ్ మండలాల్లోని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 15.90 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, ఎర్రవల్లి దయాకర్ రెడ్డి లకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ మండలంలోని 13 గ్రామాలకు రూ. 160 లక్షలు, హవేలీ ఘనపూర్ మండలంలోని 17 గ్రామాలకు రూ 200 లక్షలు, పాపన్నపేట మండలంలోని 29 గ్రామాలకు రూ. 465 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా రామాయంపేట మండలంలోని 16 గ్రామాలకు రూ.225 లక్షలు, శంకరంపేట్ ఆర్ మండలంలోని 20 గ్రామాలకు రూ.240 లక్షలు, నిజాంపేట మండలంలోని 17 గ్రామాలు 270 లక్షలు, నార్సింగి మండలంలోని 3 గ్రామాలలకు రూ.30 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన లింగని రాములు (66) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మంగళవారం వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ స్వామి, గ్రామ కో ఆప్షన్ సభ్యులు గుర్రాల సురేష్, తదితరులున్నారు.

అక్కన్నపేటలో వివాహిత మహిళ అదృశ్యం



నవతెలంగాణ-రామాయంపేట

వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని అక్కనపేట గ్రామంలో జరిగింది. అక్కన్నపేట గ్రామానికి చెందిన ముత్యం పల్లవి అనే 26 సంవత్సరాల వివాహిత ఈ నెల 4 నుంచి కనిపించకుండా పోయినట్టు భర్త ముత్యం భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక మార్కెట్లో కూరగాయలు తేవడానికి వెళ్లిన పల్లవి కనిపించకుండా పోయిందని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. భర్త ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమైన యువకుడు చెరువులో పడి మృతి



నవతెలంగాణ-రామాయంపేట

పట్టణంలోని కొత్తచెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. రామాయంపేట పట్టణానికి చెందిన దేవుని నాగరాజు అనే యువకుడు చెరువులో శవమై తేలాడు. సాయి కృప కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు సోమవారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. మంగళవారం స్థానిక కొత్తచెరువు వద్ద చెప్పులు లభించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం లభించడంతో నాగరాజు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. నాగరాజు పనిచేస్తున్న కళాశాలలో వేధింపుల వల్లే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కబడ్డీ క్రీడలను ప్రారంభించిన సీఐ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలను మంగళవారం సీఐ ఎర్రోల్ల కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు చేపట్టామన్నారు. జిల్లా నుంచి 18 టీమ్స్ పురుషులు, 8 మహిళల టీమ్స్ పోటీలో ఉన్నట్లు తెలిపారు. హుస్నాబాద్ ఎస్ఐ శ్రీధర్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్, కోహెడ ఎస్ఐ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆశాజ్యోతి కేంద్రంలో ఎమ్మెల్యే హనుమంత రావు జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ- గజ్వేల్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినం పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ ఆశా జ్యోతి కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు కామల్ల భూమయ్య ఆధ్వర్యంలో చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్,మద్ది నరేందర్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు గోదా కల్యాణం

మంత్రి హరీష్ రావును ఆహ్వానించిన ఆలయ నిర్వహకులు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక గణేష్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం జరుగు ధనుర్మాసం పురస్కరించుకుని శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావును ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి వెంకట రమాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ నిర్వహకులు కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో శ్రీ గోదా కళ్యాణం ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. స్వామి వారికి వెండి ఆభరణాలు చేయించామని, త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ఆభరణాలు స్వామి వారికి సంపర్పణ చేస్తామని తెలిపారు. గోదా కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఆసుపతిత్రిని సందర్శించిన కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మునిగడప వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎస్పీ శ్వేతాలు పరామర్శించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో మృతదేహాలను మంగళవారం రాత్రి వారు పరిశీలించారు. సంఘటన వివరాలను పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దురదృష్టవశాత్తు కాలువలో పడి ఐదుగురు మృతి చెందిన సంఘటనపై కలెక్టర్, ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు సంఘటన జరిగిన వెంటనే సిద్దిపేట కలెక్టర్, జిల్లా పోలీసు కమిషనర్ కలిసి సహాయక చర్యలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ బొమ్మల రామారంకు మృతదేహాలను తరలించాలని అధికారులకు వారు సూచించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు దగ్గరుండి మృతదేహాలను వారి సొంత గ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.





పిల్లలు బడికి-పెద్దలు పనికి



నవతెలంగాణ-రాయపోల్

6 నుంచి 14 సంవత్సరంలోపు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని పెద్దలు మాత్రమే పనికి వెళ్లాలని రాయపోల్ ఆర్ఐ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం సి ఆర్ పి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడి మానేసిన పిల్లల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ పాఠశాలలు మాత్రమే ఉండాలన్నారు. అందరూ చదవాలి అందరూ ఎదగాలని లక్ష్యంతో ఈ సర్వేను ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరంలో నిర్వహించే సర్వేలో బడి బయట పిల్లలు ఎవరున్నా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వారిని పాఠశాలలో చేర్పించేటట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయగలరని కోరారు. చాలా మంది పిల్లలు పదవ తరగతి పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యం లేక ఇంటర్మీడియట్ చేయలేక మధ్యలో చదువు మానేస్తున్నారన్నారు. .వారికోసం కూడా ఓపెన్ టెన్త్ ఓపెన్, ఇంటర్ వాటిని వినియోగించుకోనైన చదువు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు గంగ రాజు, సిపి తదితరులు పాల్గొన్నారు.



సింగిల్ విండో చైర్మన్‌ను ఓదార్చిన ఎంపీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ పీఏసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేష్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరమార్శించారు. వెంకటేశం తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. మృతికి సంబంధించిన వివరాలను ఆయన తెలుసుకున్నారు. గుండె ధైర్యంతో ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పిటిసి పంగ మల్లేశం, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దిన్, గజ్వేల్ మండల పార్టీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బెండ మధు, నాయకులు ఖాజా విరాసత్ అలి, కౌన్సిలర్లు బబ్బులు బబ్బురి రజిత,బాలమని, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గుంటూరు రాజు, కొల్గురు ఎంపిటిసి స్వామి తదితరులున్నారు.